# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శనివారం, 23 - మార్చి - 2024 | సంపుటి : 16 | సంచిక : 258 | పేజీలు 08 | వెల : 6/-


# కవితకు చుక్కెదురు..

- బెయిల్ నిరాకరించిన సుప్రీంకోర్టు
- ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచన
- కవిత నిందితురాలు కాదు.. బాధితురాలే
- లిక్కర్ పాలసీపై దర్యాప్తు సంస్థల తీరు సరికాదు
- పార్టీలను, నేతలను లొంగదీసుకునేందుకే ఈడీ దాడులు





**న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం కుంభకోణం మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కస్టడీలో ఉన్న కవితకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో కవితకు బెయిల్ ఇవ్వడానికి సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని స్పష్టం చేసింది. లిక్కర్ స్కాంలో ఈడీ అరెస్ట్, కస్టడీని సవాల్ చేస్తూ కవిత సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోదాల పేరుతో ఈడీ అధికారులు తనను అక్రమంగా అరెస్ట్ చేశారని, అనంతరం సీబీఐ స్పెషల్ కోర్టు కస్టడీకి అప్పగించడం రాజ్యాంగ విరుద్ధమని ఆరోపిస్తూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీం న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. కవిత తరపు సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, విక్రమ్ చౌదరీలు తమ వాదన వినిపించారు. తొలుత సిబల్ వాదనలు ప్రారంభిస్తూ హైకోర్టుకు వెళ్లాలని మాత్రం సూచించొద్దని ధర్మాసనాన్ని కోరారు. కవితకు వ్యతిరేకంగా ఉన్న ప్రతి స్టేట్మెంట్‌ను ఈడీ అప్రూవర్ల నుంచి సేకరించింది తప్ప, ఒక్క చిన్న ఎవిడెన్స్ కూడా దర్యాప్తు సంస్థల దగ్గర లేదన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో కవితను నిందితురాలిగా ఈడీ పేర్కొనలేదని, కానీ కవిత అరెస్ట్ రిపోర్ట్‌లో మాత్రం ఆగస్టులో కవితకు వ్యతిరేకంగా పలు ఆధారాలను చూపిందని తెలిపారు. మాగుంట రాఘవ్ ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా ఆమెను నిందితురాలిగా పేర్కొంటున్నట్లు వివరించారు. ఈడీ వ్యవహరించిన తీరు, ప్రస్తుత పరిణామాలు తమను కొంత కలిచి వేశాయన్నారు. దీనిపై స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, ఉద్వేగానికి గురి కావొద్దని సూచించారు. బెయిల్ విషయంలో ట్రయల్ కోర్టుకు వెళ్లాలని స్పష్టం చేశారు. అయితే జారండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విషయంలో ట్రయల్ కోర్టుకు వెళ్తే ఏం జరిగిందని సిబల్ వాదనలు కొనసాగించారు. ట్రయల్ కోర్టులో ఏం జరగడం లేదన్నారు. ఈ వ్యాఖ్యలపై మరోసారి స్పందించిన ధర్మాసనం, కవిత రాజకీయ వ్యక్తి అయ్యినంత మాత్రాన ఆమె పిటిషన్‌ను నేరుగా స్వీకరించలేమని స్పష్టం చేసింది. మధ్యలో కవిత తరపు మరో న్యాయవాది విక్రమ్ చౌదరి వాదిస్తూ కవిత దాఖలు చేసిన గత పిటిషన్ అంశాలను ప్రస్తావించారు. ఆ పిటిషన్ పై విచారణ సందర్భంగా కవితను అరెస్ట్ చేయబోమని ఈడీ హామీ ఇచ్చిందని, అయితే అందుకు భిన్నంగా అధికా రులు వ్యవహరించారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలపై జస్టిస్ బేలా ఎం త్రివేది స్పందిస్తూ కవిత వేసిన ఆ పిటిషన్ పై ఎలాంటి తాత్కాలిక ఉపశమనం లేదన్నారు. తరువాత 4, 5 సార్లు విచారణ వాయిదా పడిందని గుర్తు చేశారు. ఈ సమయంలో ఎలాంటి అభ్యంతరాలను లేవనెత్తలేదని, దీంతో ఈడీ ఇచ్చిన స్టేట్మెంట్‌లో ఇంటర్ లింకింగ్ ఏర్పడిందని అన్నారు. ఈ నెల 19న ఈ కేసు చివరిసారి విచారణకు వచ్చిన సందర్భంలోనూ ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా, పిటిషన్ ఉపసంహరించు కున్నారన్నారు. మరోవైపు కవిత పిటిషన్‌లో లేవనెత్తిన రాజ్యాంగ పరమైన అంశాలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం, ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఆరు వారాల్లో కవిత పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీని ఆదేశించింది. ఈడీ సమాధానంపై రిజాయిండర్ దాఖలు చేసేందుకు పిటిషనర్‌కు మరో ఆరు వారాల సమయం ఇచ్చింది.

### కవిత నిందితురాలు కాదు.. బాధితురాలే

ఎమ్మెల్సీ కవిత నిందితురాలు కాదని, బాధితురాలని బీఆర్ఎస్ ఎంపీలు పేర్కొన్నారు. ప్రయివేటీకరణకు అనుబంధంగా పాలసీలు మారినప్పుడు, ఆకర్షణీయంగా

మిగతా 8లో..

## ఆరు రోజుల ఈడీ కస్టడీకి కేజ్రీవాల్



- సుప్రీంలో పిటిషన్‌ను ఉపసంహరించుకున్న కేజ్రీవాల్
- తన జీవితం దేశానికే అంకితం అన్న కేజ్రీవాల్
- ఎన్నికల సంఘంతో ఇండియా ఫోరం నేతల భేటీ
- ఇది రూ. 600 కోట్ల స్కామ్
- కేజ్రీవాల్‌కు అందినవి రూ. 300 కోట్లు : ఈడీ తరపున సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వివరణ

**న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఆరు రోజుల పాటు (ఈనెల 28 వరకు) ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీకి రౌస్ ఎవెన్యూ కోర్టు అనుమతిచ్చింది. శుక్రవారం వైద్య పరీక్షల అనంతరం కేజ్రీవాల్‌ను రౌస్ ఎవెన్యూ ప్రత్యేక కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ మేరకు మద్యం కుంభ కోణంలో కేజ్రీవాల్ పాత్రపై ఈడీ కోర్టుకు వివరించింది. 28 పేజీల రిమాండ్ రిపోర్ట్‌ను ఈడీ కోర్టు ముందుంచింది. సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు ఈడీ తరపున వాదనలు వినిపించారు. ఈ కేసులో కేజ్రీవాల్ కింగ్ పిన్ అని, మద్యం పాలసీ అమలులో ఆయన ప్రత్యక్షంగా పాల్గొన్నారని కోర్టుకు వివరించారు. 'ఇందులో సౌత్ గ్రూప్‌నకు అనుకూలంగా వ్యవహరించారు. ఇది రూ.వంద కోట్ల స్కామ్ కాదు, రూ.600 కోట్ల స్కామ్. ఇందులో కేజ్రీవాల్‌కు రూ.300 కోట్లు అందాయి. ఈ డబ్బే పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చుపెట్టారు. రూ.45 కోట్లు హవాలా ద్వారా గోవాకు పంపారు. ఆప్, సౌత్ గ్రూప్‌ల మధ్య విజయ్‌నాయర్ వారధిగా ఉన్నాడు. విజయ్ నాయర్ కంపెనీ నుంచి అన్ని ఆధారాలూ సేకరించాం. మా దగ్గర అన్ని ఆధారాలూ ఉన్నాయి' అని ఈడీ వివరించింది. ఈ కేసులో విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను

మిగతా 8లో..

## మరో ఇద్దరికి బీఆర్ఎస్ గ్రీన్‌సిగ్నల్

- నాగర్‌కర్నూల్ నుంచి ప్రవీణ్‌కుమార్.. మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి
- ఇప్పటివరకు మొత్తం 13 మంది ఖరారు
- పెండింగ్‌లో నల్లగొండ, భువనగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్ స్థానాలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ శుక్రవారం ప్రకటించింది. మెదక్ నుంచి ఎమ్మెల్సీ పరిపాటి వెంకట్రామిరెడ్డికి, నాగర్‌కర్నూల్ నుంచి ఇటీవలే బీఎస్పీ నుంచి చేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు పార్టీ అధినేత కేసీఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీనితో మొత్తంగా బీఆర్ఎస్ 13 మంది అభ్యర్థులను ఖరారు చేసినట్టయింది. మరో 4 సీట్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి.

గతంలో ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలో జాయింట్ కలెక్టర్‌గా, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి పని చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి మెదక్ లోక్‌సభ నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా ఉంది. 2014లో పార్టీ అధినేత కేసీఆర్ మెదక్ ఎంపీగా గెలిచినా రాష్ట్రంలో బీఆర్ఎస్ విజయం సాధించడంతో రాజీనామా చేసి సీఎం పదవి చేపట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో మెదక్‌లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కేసీఆర్.. ఆర్థిక బలం కలిగిన వెంకట్రామిరెడ్డి వైపు మొగ్గుచూపినట్టు సమాచారం.

### వంటేరు పేరు వినిపించినా..

మెదక్ లోక్‌సభ స్థానం నుంచి రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేరును బీఆర్ఎస్ దాదాపు నెల రోజుల క్రితమే ఖరారు చేసినా.. వివిధ కారణాలతో ప్రకటన జాప్యం జరుగుతూ వచ్చింది. అయితే 2 రోజుల క్రితం కేసీఆర్‌ను కలిసిన వంటేరు ప్రతాప్‌రెడ్డి తనకు పోటీ చేసే ఉద్దేశం లేదని చెప్పినట్టు సమాచారం. దీంతో ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న వెంకట్రామిరెడ్డి పేరు తెరపైకి వచ్చింది.

### పెండింగ్‌లో మరో నాలుగు సీట్లు

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి 11 సీట్లలో అభ్యర్థులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇంతకుముందే ప్రకటించారు. తాజాగా ప్రకటించిన ఇద్దరి కలిపి బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసిన స్థానాల సంఖ్య 13కు చేరింది. రాష్ట్రంలోని మొత్తం 17 లోక్‌సభ సీట్లకుగాను ఇంకా నాలుగు సీట్లు హైదరాబాద్, సికింద్రాబాద్, భువనగిరి, నల్లగొండ స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ఎంపిక

మిగతా 8లో..

## భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎంపికలో వ్యూహాత్మకంగా తెరపైకి బీసీ కార్డు

- తెరపైకి తెచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- రాజకీయంగా హిట్ పెంచుతున్న భువనగిరి ఎంపీ సీటు
- కోమటిరెడ్డి బ్రదర్స్‌ను విడదీయడం అసాధ్యం
- మంత్రి బెర్త్ ఖాయం చేసుకునేందుకే రాజకీయ ఎత్తుగడలంటున్న నెటిజన్లు
- 27తరువాతనే అభ్యర్థి ప్రకటన
- భువనగిరి ఎంపీ టికెట్ అడగడం లేదు..
- పార్టీ ఆదేశిస్తే తన భార్య పోటీకి సిద్ధమని రాజగోపాల్ రెడ్డి మేలిక అంతర్యం ఏమిటి?
- కొంత ఆలస్యమైనా నాకు మంత్రి పదవి వస్తుంది : రాజగోపాల్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

జరగబోవు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ఎంపికలో రోజుకో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గతంలో మునుగోడు, భువనగిరి అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపిక సందర్భంగా తుది వరకు ఏర్పడ్డ ప్రతిష్ఠంభన తొలి నిమిషం వరకు చోటు చేసుకున్న నాటకీయ పరిణామాలు గుర్తు చేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులలో కూడా ఉమ్మడి నల్గొండ జిల్లాలో నల్గొండ పార్లమెంట్ సీటును సునాయాసంగా అధిష్టానం ప్రకటించింది. కానీ భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ బరిలో దింపాల్సిన అభ్యర్థుల పేరును ప్రకటించడంలో రోజుకో నాటిక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గత ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంట్ స్థానాన్ని గాని, అసెంబ్లీ స్థానాలకు గాని అభ్యర్థుల ఎంపిక అగ్రవర్ణాల రాజకీయ ఆధిపత్యంతోనే ముడి పడి ఉండే విషయం తెలిసిందే. ప్రభుత్వాలు ప్రకటించిన రిజర్వేషన్ల అనుగుణంగా అభ్యర్థుల పేర్లను కూడా ఉగ్రవర్ణాల రాజకీయ ఆధిపత్యం చేలా ఇస్తున్న వారే సూచించాల్సిన పరిస్థితిలు ఏర్పడ్డ విషయం తెలిసిందే. గత రెండు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జానారెడ్డి, ఆర్.దామోదర్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ ఎన్నికల రణరంగాన్ని సమర్థవంతంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో కోమటిరెడ్డి బ్రదర్స్‌కు భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లోని ఏడు నియోజకవర్గాలు వారికి రాజకీయంగా జీవంపోయడమే గాక వారికి గత దశాబ్ద కాలంగా కంచుకోటగా ఏర్పడ్డ విషయం పాఠకులకు తెలిసిందే. ఈ తరుణంలో భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లో గత రెండు దశాబ్దాలుగా కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయంగా ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగిపోతున్న విషయం తెలిసింది. ఈ తరుణంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసి వ్యూహాత్మకంగా మునుగోడు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ గుర్తుపై బరిలో దిగి విజయం సాధించిన విషయం తెలిసిందే. రాజ గోపాల్ రెడ్డి అన్నయ్య కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి విజయం సాధించి రాష్ట్ర మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఉమ్మడి నల్గొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను గెలిపించుకోవాలని


మిగతా 8లో..

## మూడంచెలుగా సమన్వయ కమిటీలు

### బూత్ కమిటీలో ఐదుగురు కీలక సభ్యులు

### లోక్‌సభ ఎన్నికలపై కాంగ్రెస్ స్పెషల్ ఫోకస్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లను గెలిచి తీరాలని కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా పెట్టుకుంది. అందులో భాగంగా అందుబాటులో ఉన్న పార్టీ ముఖ్య నేతలతో టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎన్నికలయ్యేంత వరకు ముఖ్య నేతలందరూ కలిసికట్టుగా బాధ్యతలను పంచుకోవాలనీ, కార్యకర్తల వెన్నంటి ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. గతంలో తమకు విజయం తెచ్చిపెట్టిన మల్కాజిగిరి ఎన్నికల మోడల్‌ను రాష్ట్రమంతటా అనుసరించాలని ఇప్పటికే పార్టీ ముఖ్యులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అందులో భాగంగా ఒకట్రెండు రోజుల్లోనే అన్ని నియోజకవర్గాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ , అసెంబ్లీ, బూత్ స్థాయిల్లో మూడంచెలుగా పార్టీ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తారు.

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-03-2024


## కొత్తపల్లిలో పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలములోని ధర్మోరా, మాందాపూర్ గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధకాశాఖ ఆధ్వర్యంలో బుధవారం మండల పశువైద్యాదికారులు డాక్టర్ కిరణ్ పాండే, డాక్టర్ ఉమామ సహెర్, 892 పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేశారు. వీరు వారి సిబ్బందితో కలిసి పాడి రైతుల దగ్గరకు వెళ్లి,ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న టీకాలు వినియోగం చరసుకోవాలని, పశువులు ఈ వ్యాధిబారినపడితే పాడి రైతులకు కలిగే నష్టం గురించి వివరించారు. గ్రామాలలో ప్రతి పాడిరైతు పశువులకు గాలి కుంటూ నివారణ టీకాలు వేయించుకునే విధంగా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యడాక్టర్లతో పాటు సిబ్బంది టి.వినిత, విఎల్ఓ, గంగజమున జెవిఓ, అహ్మద్ పాషా, సుదీర్ గోపాలమిత్ర, జైల్ సింగ్, శ్రీను, గంగాధర్, లక్ష్మి, పుష్ప,పాడిరైతులు పాల్గొన్నారు.

## 24న వివాహ పరిచయ వేదిక



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 24న నిజామాబాద్ మ్యారేజ్ బ్యూరో ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్ని కులాల వారికి వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 11 గంటలకు న్యూ అంబేద్కర్ భవన్ లో కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరవుతారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, అధ్యక్షుడు తిరుపతి, ఉపాధ్యక్షుడు కే. రాజకుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్. కృష్ణమూర్తి, కోశాధికారి రమణ చారి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కృతజ్ఞత పూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షుడు మానాల





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డిని రాష్ట్ర కో ఆపరటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా నియమించినంధుకు గాను కృతజ్ఞతాపూర్వకంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ ఈ సందర్భంగా హైదరాబాదులో జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర ఇంఛార్జి దిప్ దాస్ మున్షిని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శాలువా ఫ్లవర్ బొకేతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జిల్లా ఇంఛార్జి, మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు వేణు రాజ్, నిఖిల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా ఆదిలాబాద్ పార్లమెంటు సహ కోఆర్డినేటర్ గా మాదాసు స్వామి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆదిలాబాద్ పార్లమెంటు కో కోఆర్డినేటర్ గా బిజెపి సీనియర్ నాయకులు మాదాసు స్వామి యాదవ్ ను నియమిస్తున్నట్లు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ అప్ప గించిన బాధ్యతను శక్తి వంచన లేకుండా నిర్వహిస్తానని, రాబోయే ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంటు సీటుపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని, పార్లమెం టు పరిధిలోని అన్ని బీసీ కులాలను ఏకం చేయడానికి, ముకుమ్మడిగా బీసీల ఓటు బ్యాంకును భారతీయ జనతా పార్టీకి లభించేందుకు కృషి చేస్తానని, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ కు, రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కు, మాజీ ఎమ్మెల్యే, ఓబీసీ మోర్చా ఇన్చార్జి ఎండల లక్ష్మీనారాయణకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో షార్ట్ ఫిలింల ప్రదర్శన

### చట్టాలపై అవగాహనను పెంపొందిస్తాయని కలెక్టర్ వెల్లడి

### పాల్గొన్న జిల్లా జడ్జి, పోలీస్ కమిషనర్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

న్యాయ సేవాధికార సంస్థ పనితీరును వివరిస్తూ, చట్టాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు, అన్యాయాలు, మోసాలకు గురైన సందర్భాలలో న్యాయ సహాయం ఎలా పొందాలనే అంశాలను వివరిస్తూ రూపొందించిన షార్ట్ ఫిలిం లను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఉషామయూరి మల్టిప్లెక్స్ థియేటర్ లో ప్రదర్శించారు. జిల్లా జడ్జి సునీత కుంచాల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేయగా, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర అధికారులు, న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు, వివిధ వర్గాల వారు పాల్గొని ఎంతో ఆసక్తిగా షార్ట్ ఫిలిం లను తిలకించారు. చిన్నారుల పట్ల లైంగిక నేరాలకు పాల్పడితే పోక్సో చట్టం కింద అమలయ్యే కఠిన శిక్షలు, బాధితులు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఏ విధంగా సహాయం పొందవచ్చు అనే అంశాలతో కూడిన షార్ట్ ఫిలిం అందరినీ ఆలోచింపజేసింది. అదేవిధంగా సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మానసిక రుగ్మతలకు సరైన చికిత్స చేయించకుండా మూఢ నమ్మకాలతో ముడిపెట్టడం, బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకత తదితర అంశాలను ఎంతో అర్ధవంతంగా స్పృశిస్తూ సీత కథ, వల, ముందడుగు, గెలుపు, మలుపు, మనో వ్యాధి, జోజో పాపాయి శీర్షికలతో రూపొందించిన తక్కువ నిడివి కలిగిన ఫిలింలు అయినప్పటికీ ఆలోచింపజేశాయి. ముఖ్యంగా పై సందర్భాల లో అన్యాయాలు, మోసాలకు గురయ్యే వారికి లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందిస్తున్న సేవల గురించి అర్థమయ్యే రీతిలో షార్ట్ ఫిలింల ద్వారా తెలియజేశారు.వివిధ వర్గాల వారిని చైతన్యపరిచేందుకు డిఎల్ఎస్ఎ క్రియాశీల పాత్ర పోషిస్తుంది... కలెక్టర్ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., సామాజిక స్పృహతో వివిధ వర్గాల వారిని చైతన్యపరిచేందుకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ క్రియాశీలకంగా వ్యవహరిస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహిస్తోందని అభినందించారు. ఇదే కోవలో ఆయా చట్టాల పట్ల, నేటి సమాజంలో పెచ్చుమీరిన సైబర్ నేరాలు, చిన్నారులపై లైంగిక దాడులు వంటి వాటి గురించి ప్రజలను జాగృతపర్చేందుకు, సహాయం పొందే మార్గాల గురించి షార్ట్ ఫిలింల ద్వారా వివరించే ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. నేరాల నియంత్రణ దిశగా, చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్వేశంతో రూపొందించిన ఈ షార్ట్ ఫిలింలను ప్రజలందరికి చేరేవిధంగా పబ్లిక్ డొమైన్ లో పెట్టడమే కాకుండా అన్ని థియేటర్లలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో మొట్టమొదటిగా నిజామా బాదులోనే విడుదల.. జిల్లా జడ్జి సునీత కుంచాల జిల్లా జడ్జి సునీతా కుంచాల మాట్లాడుతూ.., న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన షార్ట్ ఫిలిం ప్రదర్శనను రాష్ట్ర స్థాయిలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లాంఛనంగా ప్రారంభించగా, ప్రాంతీయ స్థాయిలో మొట్టమొదటగా నిజ ామాబాద్ జిల్లాలోనే వీటిని విడుదల చేయడం జరుగుతోందన్నారు. నేర రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, చట్టాల పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ, అన్యాయాలకు గురైన సందర్భాలలో బాధితులు మనోధైర్యం కోల్పోకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఏ మేరకు సహాయం పొందవచ్చు అనే అంశాలను తెలియజేస్తూ రూపొందించిన షార్ట్ ఫిలింలు అవగాహన పెంపొందిం చేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. వీటి నిర్మాణానికి సహకరించిన వారందరికీ డీఎస్ఎల్ఏ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రజల్లో అవగాహన కల్పించేం దుకు షార్ట్ ఫిలిం రూపొందించడం గొప్ప విషయం.. సిపి కల్మేశ్వర్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ.., మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నేటి సమాజంలో డిజిటల్ నేరాలు పెరిగిపోయాయని, వాటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేలా షార్ట్ ఫిలిం రూపొందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. బాలలు, చిన్నారులపై నేరాలకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందనే అంశాలను చక్కగా వివరించారని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపోహలను దూరం చేసుకుని అవగాహన ఏర్పర్చుకునేందుకు ఇలాంటి షార్ట్ ఫిలింలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి పద్మావతి, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ట్రైనీ ఐపీఎస్ చైతన్య రెడ్డి, షార్ట్ ఫిలింలకు దర్శకత్వం వహించిన సాయిప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కిరణ్‌కు విప్లవ నివాళి అర్పించిన ఐఎఫ్టియు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు, ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ వడ్లకొండ కిరణ్ చిత్ర పటానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూల మాలలతో విప్లవ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.నరేందర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.ముత్తెన్న,ఎం.సుధాకర్‌లు మాట్లాడుతూ కామ్రేడ్ వి.కిరణ్ క్యాన్సర్ వ్యాధితో నిన్న మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ లో అమరుల య్యాడన్నారు. కామ్రేడ్ కిరణ్ మరణం కార్మిక వర్గానికి, ముఖ్యంగా ఆటో కార్మిక వర్గానికి తీరని లోటన్నారు. కామ్రేడ్ కిరణ్ అనేక కార్మిక ఉ ద్యమాలలో, ప్రజా ఉద్యమాలలో, తెలంగాణ ఉద్యమంలో చురు కైన పాత్ర పోషించాడన్నారు. ముఖ్యంగా ఆటోరంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ హైదరాబాద్ ఆటోరంగ కార్మికులతో పాటు, రాష్ట్రవ్యాప్త ఆటో రంగ కార్మికులకు అండ గా నిలిచాడన్నారు. కామ్రేడ్ కిరణ్ క్యాన్సర్ వ్యాధితో అర్ధాం తరంగా మృతి చెందటం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామ్రే డ్ కిరణ్ దోపిడీ పీడనలు లేని సమసమాజ నిర్మాణం కోసం కలలు కన్నాడని, అందుకోసం జరిగే ఉద్యమాలలో తన చివరి శ్వాస వరకు పాల్గొన్నాడని అన్నారు. కామ్రేడ్ కిరణ్ ఆశయ సాధన కోసం పోరాడడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వెంకన్న, డి. రాజేశ్వర్, ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయగౌడ్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సంధ్యారాణి, జిల్లా నాయకులు డి. కిషన్, బి.మురళి, పి. సాయరెడ్డి, టి. విటల్, చరణ్, పీవైఎల్ నాయకులు మోహన్, పిఓడబ్ల్యు నాయకులు లలిత, అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేరణనే ప్రాణపదంగా పయనిద్దాం

### జిల్లా జడ్జి సునీత కుంచాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో అందరి జీవన హక్కులు గౌరవిస్తు గౌరవప్రదమైన జీవనగమనాన్ని కొనసాగిం చాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల వ్యాఖ్యానించారు. పొక్సో చట్టం, బాల్య వివా హాల నిరోధక చట్టం, సైబర్ క్రైమ్, తదితర చట్టాలపై రూపొందించిన లఘుచిత్రం అద్భుతమైన కళాఖండమని విశ్లేషించారు. నేరాలు, శిక్షలు, సంస్కరణలు, నేర బాధితులకు పరిహారం,న్యాయ సహాయం,జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సామాజిక సేవ తదితర అంశాలపై చిత్రంలో చిత్రీకరించిన తీరును వారు అభినందించారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవ అధికార సంస్థ రూపొందించిన లఘుచిత్రాలను నగరంలోని ఉషా మల్టీప్లెక్స్‌లో వీక్షించిన అనంతరం మాట్లాడారు. బాలలపై ఏ రకమైన హింసనైన,అఘాయిత్యాన్నైన అరికట్టడానికి పౌరసమాజ సహకారం చాలా అవసరమని జిల్లా జడ్జి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. బాలల సంరక్షణ, పోషణ, రక్షణకు చట్టం పూర్తి రక్షణగా నిలబడుతుందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతు బాల్య వివాహాలు, బాలలతో కూలిపని చేయించడం, మానవ అక్రమ రవాణాను నిరోధించదానికి జిల్లా యంత్రాం గం అవిరల కృషిచేస్తున్నదని పేర్కొన్నారు.క్రిమినల్ నేరాలలో బాధితులైన వారికి జిల్లా అధికార యంత్రాంగం తగిన పరిహారం అందిస్తు అండగా నిల బడుతున్నదని కలెక్టర్ తెలిపారు. నేరమయ సంస్కృతిని అంతం చేయడంలో పోలీసుశాఖ శ్రమి స్తున్నదని పోలీస్ కమిషనర్ కల్మే శ్వర్ అన్నారు. బాలల, మహిళల భద్రతకు ప్రత్యేక విభాగాలు విధులు నిర్వహిస్తుయని తెలి పారు. ప్రేరణ లఘుచిత్రం వీక్షణ కార్యక్రమంలో న్యాయసేవ సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్, న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యంతోనే ఐటీ హబ్ విఫలం

### 671 సీటింగ్ కెపాసిటీ లో కేవలం 313 మాత్రమే ఉన్నాయి, మిగతా 368 ఖాళీలు

### దీనికోసం ఐటీ మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తా

### నైట్ షిఫ్ట్ వారి కోసం బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ

### ఐటీ హబ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరం బైపాస్ లో గత ఎనిమిది నెలల క్రితం ప్రారంభించిన ఐటీ హబ్ ను మొదటిసారిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సందర్శించారు. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతు గత ప్రభుత్వం మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ ప్రారంభించిన నిజామాబాదు ఐటి హబ్, కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించి ఇక్కడ ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో నిర్మించిన గత పాలకులు దృష్టి పెట్టకపోవడంతో కంపెనీలను తీసుకురావడంలో విఫలం అయ్యారన్నారు. 671 సీటింగ్ కెపాసిటీ ఉన్న ఈ ఐటీ హబ్ లో 313 మాత్రమే పూర్తి అయని, ఇంకా 368 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో తప్పకుండ ఐటి హబ్ పైన ప్రతేక దృష్టి సారించి టాప్ కంపెనీలతో మాట్లాడి నిజామాబాదు మన ఐటి హబ్ కు తీసుకొచ్చే విదంగా కృషి చేస్తానన్నారు. ప్రస్తుత ఐటి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి ఐటి హబ్ అభివృద్ధి కోసం, ఇక్కడ ఉన్న నిరుగ్యోగులకు ఉపాధి కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిగ్రీ, బి టెక్ చదువుతున్న, పూర్తి చేసిన నిరుద్యోగులు టాస్క్ ద్వారా ఐటీ, నాన్ ఐటీ రంగాలలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తీసుకొని ఉపాధి అవకాశాలు పొందొచ్చని, ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఐటి హబ్ యాజమాన్యం, ఉద్యోగులు రాత్రి పని చేసే వారికీ బస్సు సౌకర్యం కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా డిపో మేనేజర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉ పాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, కార్పొరేటర్స్, ఇల్లేందుల మమతా, పంచారెడ్డి ప్రవళిక, ఇప్పకా యల సుమిత్ర కిషోర్, మాయావర్ సావిత రాజ్, మీసేవ శ్రీనివాస్, మెట్టు విజయ్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, బీజేపీ నాయకులు, భాస్కర్, పవన్ ముందడ, ఆనంద్, రాజేందర్, కృష్ణ, హరీష్, సాయి, బాబీ సింగ్, కోవా రమేష్, రంజిత్, సాయిరామ్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (23-03-24)f_times of varha main (13-2).qxd 3/23/2024 6:10 AM Page 3



# మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకుసాగాలి

**ఈ సన్మానాలకు మహిళా ఉద్యోగులు నూటికి నూరుపాళ్ళు అర్హులే**

**జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

**టీఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో పురుష ఉద్యోగులకు ఏమాత్రం తక్కువ కాకుండా మహిళా ఉద్యోగులు సైతం సమర్ధవంతంగా విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని టీఎన్జీవోఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఉత్తమ సేవలందించిన మహిళా ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ.. ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీఎన్జీవోఎస్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు




క్రీడా పోటీలు నిర్వహించి ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సన్మానానికి మహిళా ఉద్యోగులు నూటికి నూరు శాతం అర్హులని, మహిళా ఉద్యోగులు విధులను నిర్వర్తిస్తూనే, మరోపక్క ఇంటి పనులు, కుటుంబ బాధ్యతలను కూడా చక్కబెడుతున్నారని, మొత్తంగా చూస్తే 360 డిగ్రీల కోణంలో నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. అయితే మహిళలు తమ ఇంటిని చక్కదిద్దినట్లే సమాజ మార్పునకు కూడా దోహదపడాలని కలెక్టర్ హితవు పలికారు. ఇంకనూ సమాజంలో అక్కడక్కడా మహిళల పట్ల ఒకింత వివక్ష కనిపిస్తుందని, ఇది దూరం కావాలంటే మహిళలే క్రియాశీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి తల్లి తమ పిల్లలను ఆడ, మగ అనే భేదం లేకుండా సమాన దృక్పథంతో సమ ప్రాధాన్యత చూపాలని హితవు పలికారు. దీనివల్ల బాలికలు కూడా ధైర్యంగా ముందుకు సాగేందుకు అవకాశం కల్పించినట్లు అవుతుందన్నారు. అంతేకాకుండా సమ భావన వల్ల పురుషులు కూడా సమాజంలో మహిళల పట్ల గౌరవ భావం కలిగి ఉంటారని అన్నారు. చిన్ననాటి నుంచే బాలికలలో ఆత్మస్థైర్యం పెంపొందిస్తూ, వారిని మానసికంగా దృఢత్వం కలిగి ఉండేలా తల్లిదండ్రులు తోడ్పాటును అందించాలని కలెక్టర్ హితవు పలికారు. మహిళల రక్షణ, భద్రతా కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను అమలు చేస్తున్నాయని, వాటి గురించి అవగాహన ఏర్పర్చుకోవాలని సూచించారు. మహిళా ఉద్యోగులకు కూడా ప్రత్యేకంగా కొన్ని సదుపాయాలూ కల్పించబడ్డాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యాలయాలలో, పని ప్రదేశాలలో ఇబ్బందులు ఎదురైతే ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని, మహిళల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్, కార్యదర్శి ఎం. నాగరాజు, జిల్లా సంఘం అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్, కార్యదర్శి శేఖర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, జిల్లా సాంఘీక సంక్షేమ అభివృద్ధి అధికారిణి శశికళ, మహిళా ఉద్యోగులు, టీఎన్జీవోల సంఘం ప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## చెక్ పోస్ట్ లను పరిశీలించిన ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్, సాలుర మండలాలలోని సాలుర అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్, కండ్గావ్ గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ శుక్రవారం పరిశీలించారు. చెక్ పోస్ట్ సిబ్బంది నిర్వర్తించాల్సిన విధులపై పలు సూచనలు చేశారు. చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బోధన్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నాలుగు ఎస్ఎస్టి చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు ముగిసేంతవరకు చెక్ పోస్టుల వద్ద నిరంతరం 24 గంటల పాటు తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్, రవాణా, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ తదితర శాఖలు ఉమ్మడిగా తనిఖీలు చేపడుతాయన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని, అక్రమ మద్యం, నగదు వంటి వాటిని గుర్తించి సీజ్ చేస్తారని చెప్పారు. అయితే తనిఖీల వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు ఎవరైనా యాభై వేలకు పైగా నగదును వెంటబెట్టుకొని ప్రయాణాలు చేయాల్సి వస్తే సరైన ఆధారాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఆధారాలు లేనట్లయితే అట్టి నగదు జప్తు చేయడం జరుగుతుందన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందిని ఆదేశించారు.

## ఎకరానికి 25వేల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి : ఎంపీ ధర్మపురి అరవింద్

**దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎంపీ**

**గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే రైతులకు కన్నీళ్ళు..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





గత ప్రభుత్వం రాష్ట్రంలో ఫసల్ బీమా యోజనను అమలు చేయకుండా రైతులను పట్టించుకోలేదని ఈ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలైనా ఫసల్ బీమా యోజనను అమలు చేయడం లేదని, ప్రణాళిక బద్ధంగా విజన్ లేకుండా గాలికి గ్యారెంటీలు, ఓట్లకోసం వాగ్దానాలు చేస్తూ పార్టీలు రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నాయని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గతవారం కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. బోధన్ నియోజకవర్గం ఎడపల్లి మండలం పోచారం గ్రామ శివారులో అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఎంపీ అర్వింద్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. పంట నష్టం వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన అమలు చేయకపోవడం వల్ల ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఇబ్బందులు పడాల్సివస్తుంది ని అన్నారు. దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 25వేల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫసల్ బీమా అమలు చేయకపోవడం వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందలేక పోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలకు డబ్బులు లేవని ఈ ఆలోచన విధానంతో పనిచేసే ప్రభుత్వాలు నిలబడలేవన్నారు. ఓట్ల కోసం మ్యానిఫెస్టోలు, సంపాదన, దోచుకొని ధోరణిలో పార్టీలు ఉండొద్దన్నారు. రాష్ట్రంలో ఫసల్ బీమాను అమలు చేస్తే లాభం లేకున్నా రైతులకు నష్టం రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోధన్ నియోజకవర్గ నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ల శ్రీధర్, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, ఎడపల్లి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్, రెంజల్ జడ్పీటీసీ మేక సంతోష్, రెంజల్ ఎంపీపీ రజిని కిషోర్, బీజేవైఎం అసెంబ్లీ సూరకిరణ్, ఎడపల్లి మండల ప్రధాన కార్యదర్శి సృజన్, ఎస్సి మోర్చా అధ్యక్షులు కోటేశ్వర్, వెల్మల విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి జక్కుపోశెట్టి, పోచారం, ఎంఎస్సిఫారం, జైతాపూర్ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల్లో నీటి కొరత లేకుండా చూడాలి

**డ్వామా పిడి సాయగౌడ్**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

గ్రామాల్లో నిర్వహిస్తున్న నర్సరీల్లో నీటి కొరత లేకుండా చూడాలని డ్వామా పిడి సాయగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎడపల్లి మండలంలోని కుర్ణపల్లి, ఠాణాకలాన్, ఎడపల్లి గ్రామాలను ఏపీడి ఓంపాల్ తో కలిసి ఆయన సందర్శించారు. కుర్ణపల్లి, ఠాణాకలాన్ గ్రామంలో నర్సరీని, పల్లెప్రకృతి వనాన్ని, సంపదవనాన్ని పరిశీలించారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రం శివారులో పెద్ద మాటుకాల్వను ఉపాధికూలీల ద్వారా శుభ్రం చేస్తున్న పనిని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ గ్రామంలో ఉపాధికూలీలు 100మందికి తగ్గకుండా పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రాబోయే ఎండాకాలంలో నర్సరీల్లో మొక్కలు ఎండిపోయే ప్రమాదముందని, నీటి వసతి ఉండేలా గ్రామ పంచాయతీలు చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడివెంట ఎంపిడిఓ గోపాలకృష్ణ, ఏపీఓ శ్రీవాణి, టీఏలు జ్యోతి, జ్యోతి, సెక్రటరీలు హేమ, బండినర్సయ్య తదితరులు ఉన్నారు.

## కవి "ఘనపురం" కు సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా మార్చి 21 గురువారం రాత్రి హైదరాబాద్ కళాభారతి సిటీ కల్చరల్ సెంటర్లో భారత సాహిత్య అనువాద పరిషత్, విమల సాహిత్య సమితి సంయుక్త నిర్వహణలో జరిగిన కవి సమ్మేళనం హృద్యంగా సాగింది. నిజామాబాద్ కు చెందిన ప్రముఖ కవి ఘనపురం దేవేందర్ ఈ కవి సమ్మేళనంలో "అస్తిత్వం" అనే కవితను చదివి అందరి మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘనపురం దేవేందర్ ను ఘనంగా సన్మానించారు. డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కవి సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్, డాక్టర్ నాళేశ్వరం శంకరం, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, డాక్టర్ జల్ది విద్యాధరరావు, డాక్టర్ వి. డి. రాజగోపాల్, డాక్టర్ దామోదరాచారి, పద్మ, రమాదేవి కులకర్ణి, సుతారపు వెంకట్ నారాయణ, నివాస్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాదశక్తులపై సమరశీల పోరాటాలకు విశ్వవిద్యాలయాలే కేంద్రం కావాలి

**పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత విప్లవ వేగుచుక్క కామ్రేడ్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా పి డి ఎస్ యు, పి వై ఎల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో తెలంగాణ యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ సెమినార్ హాల్లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా హాజరైన రాష్ట్ర ప్రధానకార్యదర్శి నామాల ఆజాద్ మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చిందని విమర్శించారు. స్వదేశంలో కూడా ఆదాని, అంబానీ, టాటా లాంటి కార్పొరేట్ సంస్థలకు విశ్వవిద్యాలయాలు పెట్టుకునేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసు కుంటున్న చర్యలని విమర్శించారు. విద్యను కాషాయీకరణ వైపు



తీసుకువెళుతుందన్నారు. శాస్త్రీయమైన ఆలోచనలను, దూరం చేసేందుకు విద్యార్థుల మెదల్లో మత భావాలతో కూడిన పాఠ్యాంశాలను జాతీయ నూతన విద్యా విధానం పేరుతోను తీసుకొస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణలను వ్యతిరేకించాలని భగత్ సింగ్ చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్రీయ విశ్వ విద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని వారు దుయ్యబట్టారు. నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేసిన బిజెపి ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పున్నయ్య మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని వారు ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించకుండా, ఫెలోషిప్స్ విడుదల చేయకుండా, ఖాళీలు భర్తీ చేయకుండా ప్రభుత్వ విశ్వవిద్యలయాలపై కేంద్ర ప్రభుత్వం అక్కసుతో కూడిన దాడికి పాల్పడుతున్నారన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దత్తహరి మాట్లాడుతూ. యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై విద్యార్థులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభలో పిఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అనీష్, నవీన్, వీడియోస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, కోశాధికారి నిఖిల్, నాయకులు మమత, మహేష్, అజయ్, ముస్తాఫ, యూనివర్సిటీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జి జి హెచ్‌లో క్లబ్ ఫుట్ వ్యాధిపై శిక్షణ

**అమెరికాకు చెందిన అనుభవజ్ఞుడైన డాక్టర్ కార్ల్ టన్ బ్రూస్ స్మిత్ ద్వారా శిక్షణ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎముకల విభాగం ఆధ్వర్యంలో అమెరికా నుంచి విచ్చేసిన అనుభవజ్ఞులైన డాక్టర్ కార్లటన్ బ్రూస్ స్మిత్ నేతృత్వంలో పిల్లలలో పుట్టుకతో లోపం గా ఉండే క్లబ్ ఫుట్ (వంకర పాదాలు) వ్యాధి సమస్యలు, చికిత్స విధానాలను ఎముకల విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెంట్స్, పిజీలు, నోస సభ్యులకు క్లుప్తంగా ఆచరణాత్మకంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులో సుమారు 50 మంది వైద్యులు పాల్గొన్నారు. ఎముకల విభాగపు విభాగాధిపతి డాక్టర్ ఎం. నాగేశ్వరరావు, ప్రొఫెసర్ డాక్టర్ పి. ఎల్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ కిరణ్ కుమార్ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, డాక్టర్ నరేంద్ర కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ఇతరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా క్లబ్ ఫుట్ ఏ విధంగా సంభవిస్తుంది, దానికి గల కారణాలు, దానికి నివారణ చర్యలు ఇతర అంశాలపై డాక్టర్ స్మిత్ క్లుప్తంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలి




**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వీ. ఎస్. రమ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశంలో కార్మిక వర్గానికి నష్టం చేస్తూ కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించేందుకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వీ. ఎస్. రమ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిఐటియు జిల్లా సమావేశానికి శంకర్ గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సిఐటియు ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ హాజరై మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల కాలంలో దేశంలో బిజెపి కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరించిందని మండిపడ్డారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి కార్మికులను యాజమాన్యాలకు కార్పొరేట్ శక్తులకు కట్టు బానిసలుగా మార్చేందుకు యత్నిస్తున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ పట్ల వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు మతం పేరుతో ప్రజల మధ్య వైశామ్యాలు పెంచి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను ఎన్నికల్లో ఓడించాలని లేకుంటే బీజేపీ తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలు రాబోయే కాలంలో కార్మికులకు ఉరితాడులుగా మారుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం నెలకు రూ. 26,000 అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న అన్ని రంగాల కార్మిక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ. రమేష్ బాబు, ఈవీఎల్ నారాయణ, సహాయ కార్యదర్శులు నన్నే సాబ్, మోహన్, రేణుక, బాలమణి సుకన్య, స్వప్న. సాహేరా బేగం, లక్ష్మి, మౌనిక, మమత, పసియోద్దీన్, మోహన్, గణేష్, అబ్దుల్, నీలావతి లక్ష్మి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-03-2024



## ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ కరపత్రాల ఆవిష్కరణ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డిచ్పల్లి లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా 53వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ ప్రొఫెసర్ కనకయ్య ఆధ్వర్యంలో ఈ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయంలో 53వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయంలో క్రీడా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాంటాక్ట్ అధ్యాపకుల అధ్యక్షుడి డాక్టర్ దత్త హరి, యూనివర్సిటీ పరిశోధక సంఘం అధ్యక్షుడు పుప్పాల రవి, విశ్వవిద్యాలయ నాయకులు రాజేందర్, నిరంజన్, అశ్విన్, విజయ్, ఉదయ్, మహేష్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ లో ఘనంగా గురు రవి దాస్ 647వ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడబీ

బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని స్థానిక రోహిదాస్ మోచి కుల సంఘం ఆవరణలో శుక్రవారం మోచి కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ శిరోమణి జగద్గురు రవిదాస్ మహారాజ్ 647 జయంతిని ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మోచి కుల సంఘం అధ్యక్షులు మిల్కీకర్ నడిపి బసవలింగం, ప్రధాన కార్యదర్శి మిల్కీకర్ నడిపి గంగారం, కోశాధికారి మిల్కీకర్ బలరాం, కార్యదర్శి మిల్కీకర్ గంగారం, సలహాదారునిగా గుండె కోయల్కర్ గంగాధర్, తోపాటు కుల సంగం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిజెపి నియోజకవర్గం నేత శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం మోస్రా మండల కేంద్రంలో బిజెపి బాన్సువాడ నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ గార్గే సహకారంతో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న సందర్భంగా ఈ ఏర్పాటు చేయడం జరిగింది..మోస్రా మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ గౌడ్,వార్డ్ సభ్యులు లింగం ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో గూత్పే భూపాల్ రెడ్డి,శ్రీహరి గౌడ్,యోగి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి,వినోద్,సంతోష్,గణేష్,లక్ష్మణ్ రెడ్డి,దశరథ్, శేఖర్ గౌడ్, పోతరాజు, హన్మాండ్లు,మర్కయ్య తదితరులు, పాల్గొన్నారు .

## గవర్నర్‌ను కలిసిన రెడ్ క్రాస్ సొసైటీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించిన మాన్యశ్రీ రాధాకృష్ణన్ ను రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గము, పాలకమండలి సభ్యులు మర్యాదకు పూర్వకంగా కలిశారు. రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, విశ్రాంత ఐఏఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మదన్మోహన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోటిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, ఈవి శ్రీనివాస్, మియాపురం రమేష్, జూనియర్ రెడ్ క్రాస్ సభ్యుడు సంజీవరెడ్డి, కామారెడ్డి జిల్లాలతోపాటు పలు జిల్లాల చైర్మన్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుష్ప పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ సెక్రెటరీ వెంకటేశం ను రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ రాష్ట్ర చేప డుతున్న కార్యక్రమాలను గవర్నర్ కు వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సభ్యులను ఉద్దేశించి గవర్నర్ మాట్లాడుతూ నేను కూడా తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ అంత ర్జాతీయ స్థాయికి తేవడానికి మీతో ముందుంటానని, ప్రతి జిల్లాకు వచ్చి రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన జిల్లా రెడ్ క్రాస్ ప్రతినిధులను పరిచయం చేసుకొని జిల్లాల్లో వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను, ఎంత మంది వాలంటీర్స్ జిల్లాలో పనిచేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

# హంతకులే సంతాప సభ పెట్టిన తీరులో బీఆర్ఎస్ పార్టీ

**పంటల నష్ట పరిహారంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ కు లేదు**

**పంటల భీమా పథకాన్ని అమలుచేయకుండా రైతుల ఉసురు పోసుకున్నది బీఆర్ఎస్**

**అలాంటి టిఆర్ఎస్ ఇప్పుడు పంట నష్టపరిహారం గురించి మాట్లాడటం హంతకులే సంతాప సభ పెట్టినట్లుగా వుంది**

**దాదాపు 25 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే నయా పైసా ఇచ్చిన పాపాన పోలే.. నాటి కెసిఆర్ ప్రభుత్వం**

**పంట నష్టం ఇప్పించాలని రైతులు హైకోర్టును ఆశ్రయించిన చరిత్ర దేశంలో ఎక్కడా లేదు**

**7219 కోట్ల విలువైన పంట నష్టం జరిగిందని హైకోర్ట్ కి చెప్పిన కెసిఆర్ సర్కార్.. దిగిపోయిన నాటికి పైసా ఇవ్వలేదు**

**విలేకరుల సమావేశంలో కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి ఆగ్రహం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పంటల బీమా పథకాన్ని అమలు చేయకుండా రైతుల ఉసురు పోసుకున్న భారత రాష్ట్ర సమితి పార్టీ ఇప్పుడు పంట నష్ట పరిహారం గురించి మాట్లాడటం హంతకులే సంతాప సభ నిర్వహించిన తీరుగా ఉందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ ఉపాధ్యక్షుడు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ పంట నష్టపరిహారం గురించి మాట్లాడే అర్హత హక్కు భారత రాష్ట్ర సమితి పార్టీకి ఏమాత్రం లేదని హెచ్చరించారు. అంతేకాకుండా దాదాపు 25 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే నయా పైసా ఇచ్చిన దాఖలాలు అప్పటి కెసిఆర్ ప్రభుత్వ పాలనలో లేనే లేదన్నారు. అంతేకాకుండా పంట నష్టం ఇప్పించాలని రైతులు హైకోర్టును ఆశ్రయించిన చరిత్ర దేశంలో ఎక్కడ లేదు కానీ కెసిఆర్ ప్రభుత్వ పాలనలో తెలంగాణలో ఏర్పడిందన్నారు. 7219 కోట్ల విలువైన పంట నష్టం జరిగిందని హైకోర్టుకు చెప్తే కేసీఆర్ సర్కార్ దిగిపోయిన నాటికి నయా పైసా కూడా ఇవ్వలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కేంద్రం నుంచి వచ్చిన 1500 కోట్ల పంట నష్టాన్ని కూడా పంపిణీ చేయలేదు మీ ప్రభుత్వం అని మండిపడ్డారు. దేశంలో పంటల బీమా పథకం అమలుచేయని ఏకైక రాష్ట్రం తెలంగాణ అని గుర్తు చేశారు. అకాల వర్షాలు వచ్చినా, వడగండ్లు పడినా, ప్రకృతి విపత్తులు వచ్చి పంటలు నాశనమైనా రైతులకు న్యాయం చేయాలని ఏనాడూ చెలించలేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాంటిది తొమ్మిదేళ్ల తర్వాత ఒకసారి కేసీఆర్ పంటలు పరిశీలించి నష్టపరిహారం ఇస్తున్నట్లు హడావిడి చేసిన అతి కొద్ది మందికి మాత్రమే ఇచ్చారన్నారు. మేము అధికారం లోకి వచ్చి మూడు నెలలు అవుతుండగా తొలిసారి నష్టం జరిగిందన్నారు. అయినా మా ముఖ్యమంత్రి సర్వే చేయమని సూచించి నష్టపరిహారంగా 10 వేలు ప్రకటన చేశాడని గుర్తు చేశారు. పంటల ఫసల్ బీమా యోజనలో తెలంగాణ ప్రభుత్వము చేరిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే ఆ పథకంలో చేరుతున్నట్లు ఏంటి వ్యవసాయ సెక్రటరీ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందం చేసుకున్నారని చెబుతూ అది మా చిత్తశుద్ధికి నిదర్శనం అని హితవు పలికారు. మీ మాదిరిగా 9 సంవత్సరాలు పడుకొని హడావిడి చేసి అది కూడా పూర్తిగా ఇవ్వలేని మీరా మాట్లాడేది అని సవాల్ చేశారు. హైదరాబాద్ లో ఎన్నికలు ఉంటే వర్ష బాధితులకు డబ్బులు ఇచ్చారన్నారు. అదే సమయంలో పంట నష్టపోతే ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. రైతుబంధు చైర్మన్ గా అప్పుడున్న పల్ల అప్పుడు ఎందుకు మాట్లాడలేదని సందేహం వ్యక్తం చేశారు. రైతులకు పంట నష్టం ఇవ్వాలని హైకోర్ట్ చెప్పితే ఇవ్వకుండా సుప్రీం కోర్టుకు వెళ్లి తప్పించుకున్న మీరు మాట్లాడడం సమంజసమా అన్నారు. మీ హయాంలో వర్షాలు పడి పంటలు నష్టపోతే ఎక్కడికి కూడా మీరు వెళ్ళలేదని,ఆనాడు ఏ నిద్రావస్థలో ఉన్నావు పళ్ళ అని ప్రశ్నించారు. లక్ష రూపాయల రుణమాఫీ పథకం అమలు చేయకుండా రైతుల ఉసురు పోసుకున్నది బీఆర్ఎస్ పార్టీ అని, రైతులంతా బ్యాంకుల్లో డిఫాల్టర్లుగా మారారని, ప్రైవేటు అప్పులపై ఆధార పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు.. పంటలు నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి రైతులకు భరోసా ఇవ్వడమే కాకుండా ఎకరానికి రూ. 10 వేల నష్టపరిహారం ఇస్తామని మా ప్రభుత్వం ప్రకటించిందని ధీమా వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో ఏఈఓ, ఏవో లు పంట నష్టంపై సర్వే చేస్తున్నారని, పంట నష్టపోయిన రైతులకు కనీసం ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వని టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులపై ప్రేమ కురిపించటం దయ్యాలు వేదాలు వల్లించడం కాదా అన్నారు. ఒక్కసారి గుండె మీద చేయి వేసుకొని ఆత్మ పరిశీలన చేసుకోండని సూచించారు. మాది వ్యవసాయ ప్రభుత్వం, రైతులతో పేగు బంధం మాది... మీ లాగా పెట్టుడు బంధం కాదు..మాది పుట్టు బంధం అని అన్నారు. రైతులకోసం ఒక్కొక్కటి చేసుకుంటూ వస్తున్నామని మీలాగా రైతులకు బేడీలు వేసి జైల్లో పెట్టే ప్రభుత్వం మాది కాదని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మూప్పా గంగారెడ్డి, సిరికొండ గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అల్లూరి మహేందర్ రెడ్డి, కిసాన్ సెల్ శశిందర్ రెడ్డి, సుంకేట బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గత కొంతకాలంగా ఆగిపోయిన భోజన ఏజెన్సీ బిల్స్..?

**ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకి అందని నాణ్యమైన మధ్యాహ్నం భోజనం?**

**ఈ పథకానికి మంగళం పడేస్తరా.?**

**బీసీ సంఘం రాష్ట్ర యువజన కార్యదర్శి తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పుట్ట భాస్కర్**

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసినటువంటి మధ్యాహ్న భోజన పథకం చాలా రోజులుగా నాణ్యతగా అమలు కావడం లేదు. దీనికి గల ముఖ్య కారణాలు మధ్యాహ్న భోజనం వండి పెట్టే భోజన ఏజెన్సీల బిల్లులు రాకపోవడమే. ఇప్పటికీ కొన్ని పాఠశాలలు దాదాపు మధ్యాహ్న భోజనాన్ని అరకొరగానే నడుస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో అప్పులు తెచ్చి నిర్వాహకులు మధ్యన భోజనానికి కొనసాగిస్తున్నారు. గత కొంతకాలం నుంచి వాళ్లు ప్రభుత్వ కార్యా లయాల దగ్గర పెండింగ్ బిల్స్ విడుదల చేయాలని ధర్నా కూడా నిర్వ హిస్తున్నారు. ప్రభుత్వం నుంచి కానీ అధికారుల నుంచి గాని ఏ లాంటి స్పందన లేదు.! ఇది ఇలాగే కొనసాగితే దాదాపు ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని ఆపేస్తారేమో అని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్స్ రాక పోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వాళ్ళు పెట్టలేకపోతున్నారు. పెట్టిన భోజనం నాణ్యత లేకపోవడం విద్యార్థులు తినడం మానేశారు. కొన్ని కొన్ని పాఠశాలలో ఆ భోజనం తిన్న విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు హాస్పిటల్ ల్లో కూడా జాయిన్ అయ్యారు గతంలోనే చూసాం.! ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని సూచించి విద్యార్థులకు మధ్యాహ్నం ఏజెన్సీ వారికి కూడా ఆదుకుంటారని మనస్ఫూర్తిగా ప్రభుత్వ అధికారులను,తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ తరుపున కోరుకుంటున్నా.!

## ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ గా నియామకమైన కాసుల బాలరాజ్ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సభ్యులు టీపీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ పదవికి కృషిచేసిన మహేష్ కుమార్ ని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్, కాంగ్రెస్ నాయకులు బోడ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీల్లో బయటపడ్డ భారీ అవినీతి

**గ్రామపంచాయతీ పనుల్లో రికార్డులు లేవు, కొలతలు లేవు, పనులన్నీ అసంపూర్తి**

**బాధ్యుల నుంచి రికవరీ చేస్తామన్న జిల్లా అధికారులు**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి




తుంగతుర్తి మండలంలో 13వ విడత జాతీయ ఉపాధి హామీ లో భారీ అవినీతి జరిగింది. ఈ మేరకు గురువారం నిర్వహించిన సామాజిక తనిఖీల్లో భాగంగా పూర్తిస్థాయిలో రికార్డులు, జిల్లా అధికారులు పరిశీలించారు. ఈ మేరకు సంతకాలు, చేయని పనులకు కూడా డబ్బులు చెల్లించినట్లు మొత్తంగా నాలుగు లక్షల 45,517 రూపాయల భారీ అవినీతి జరిగిందని తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని డి ఆర్ డి ఎ పి డి మధుసూదన్ రాజ్ తెలిపారు. మండలంలో మొత్తం 24 గ్రామపంచాయతీలో కొత్తగూడెం 7450 రూపాయలు గానుగ బండ 6000 రూపాయలు మానాపురం 6400 రూపాయలు రావులపల్లి ఎక్స్ రోడ్ 11000 రూపాయలు సింగారం తండా 5700 రూపాయలు గొట్టిపర్తి 4000 రూపాయలు కాశీ తండాలో 9300 రూపాయలు రామన్నగూడెం లో 8870 రూపాయలు ఏనకుంట తండా 12వేల 175 రూపాయలుగుడి తండ 1000 రూపాయలు సూర్య తండలో 7000 రూపాయలు బాపన్ భాయ్ తండా 4691 రూపాయలు బండారామారం 11194 రూపాయలు మంచి తండా78297 రూపాయలుసంగం 29182 అన్నారం 8031 వెంపటి 2000 తూర్పు గూడెం 4000 వెలుగు పల్లి 20,356 కేశవపురం 39061 రావులపల్లి 24000 దేవుని గుట్ట తండా 12253 తుంగతుర్తి మండల కేంద్రంలో అత్యధికంగా132903 రూపాయలు అవినీతి జరిగిందని తెలిపారు మొత్తం మండలంలో రికవరీ4,45,517 రూపాయలు నమోదు చేసినట్లు ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ , టెక్నికల్ అసిస్టెంట్ పై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి శైలజ ఎంపీడీవోలు శేషు శర్మ, భీమ్ సింగ్ నాయక్, ఏపీఓ వెంకన్న, ఆనంద్, టెక్నికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడలో బిజెపి కార్యకర్తల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

భారతీయ జనతాపార్టీ బాన్సువాడ మండల కేంద్రంలో శుక్రవారం మండల అధ్యక్షులు సాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశం లో పాల్గొన్న అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, కో కన్వీనర్ కాపుగండ్ల శ్రీనివాస్ , ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మక్కన్న, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, ఓబి సి అసెంబ్లీ కన్వినర్ సాయిలు, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.





జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
23-03-2024


# హైద్రాబాద్ శివార్లలో డ్రగ్స్ పరిశ్రమ

**ఇంటర్ పోల్ అప్రమత్తం చేయడంతో రంగంలోకి దిగిన డిసిఎ అధికారులు ఐడిఎ బొల్లారంలో డ్రగ్స్ కలకలం**

**పిఎస్ఎన్ మెడికేర్ పరిశ్రమలో సోదాలు తనిఖీల్లో భారీగా పట్టుబడ్డ నిషేధిత డ్రగ్స్**

**రూ. 8.99 కోట్ల విలువచేసే మెపిడ్రిన్ స్వాధీనం**

**సిగరెట్లలో పెట్టి అమ్ముతున్నట్లు గుర్తింపు**

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

హైదరాబాద్ శివారులో మరోసారి డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టయింది. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డిసిఎ), ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించారు. భారీగా డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసు కున్నారు. మొత్తంగా రూ.8.99 కోట్ల రూపాయల విలువచేసే డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. సంగారెడ్డి పరిధిలోని ఐడిఎ బొల్లారంలోని ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా ఇంటర్ పోల్ సమాచారం రావడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇంటర్ పోల్ సహాయంతో పిఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో శుక్రవారం సోదాలు చేపట్టారు. నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. 90 కిలోల



మెపిడ్రిన్ డ్రగ్స్‌ని డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనపర ంచుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్న సదరు సంస్థ డైరెక్టర్ కస్తూరి రెడ్డి నెమల్లపూడిని అరెస్టు చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తు న్నట్లు గుర్తించారు. మరోవైపు హైదరాబాదులో కూడా డ్రగ్స్ సప్లై చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్ పోల్ సహాయంతో డ్రగ్స్ రాకెట్టు గుట్టురట్టు చేసినట్లు వి.బి.కమలాసన్ రెడ్డి వెల్లడించారు. పీఎస్ఎన్ కంపెనీ పలు దేశాలకు డ్రస్సును సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం. ప్రధానంగా యూరప్‌కు భారీ మొత్తంలో డ్రగ్స్‌ను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. కాగా, పోలీసులు ఎన్ని కఠిన చర్యలు తీసుకుం టున్నా, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణ ఉండాలన్న ప్రభుత్వ లక్షానికి అనుగుణంగా పోలీసులు ఉక్కుపాదం మోపడంలో తమ సర్వశక్తు లొడ్డుతున్నా డ్రగ్ రాకెట్లు బయటపడుతూనే ఉ ండటం గమనార్హం. మత్తుకు బానిసగా మారిన యువతను టార్గెట్ చేసుకున్న మాఫియా చివరకు వారినే ఏజెంట్లుగా మార్చి చాపకింద నీరులా తమ సామ్రాజ్యాన్ని పెంచుకుం టూనే పోతుండటం గమనార్హం. డబ్బుల కోసం భావితరాల యువ తను ఈ డ్రగ్స్ ముఠాలు నాశనం చేస్తున్నారు. ఉడుకు రక్తం యువత ఆ మత్తుకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవడంతో పాటు దేశ ద్రోహులుగా కూడా మారుతున్నారు.. డ్రగ్స్ మాఫియాలు తమ స్వప్రయోజనా లకు యువతను బానిసలుగా మారుస్తు న్నాయి. మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు, నిపుణులు పదే పదే సూచిస్తున్నారు. హెచ్చరిస్తున్నారు కూడా. అయితే డ్రగ్స్ మత్తులో పడిన యువత బయటికి రాలేక ఆ ఊబిలోకి దగడమే కాకుండా అదే డ్రగ్స్ కోసం తాము సరఫరాదారులుగా మారుతూ డ్రగ్స్ సామ్రాజ్యాన్ని పెంచి పోషిస్తున్న తీరు విస్మయానికి గురి చేస్తోంది. దేశానికి ఆదర్శంగా నిలవాల్సిన యువత డ్రగ్స్ మాయలో పడటం నిజంగా దురదృష్టకరమన్నారు. డ్రగ్స్ బారిన పడకుండా యువతను రక్షించడం కోసం ఓ వైపు అవగాహనా సదస్సులు, మరోవైపు డ్రగ్స్ కేసులో దొరికితే జీవిత ఖైదు, లేదా ఉరి శిక్షలు ఉంటాయాన్ని పోలీసులు హెచ్చరిస్తున్నా ఫలితం అంతంత మాత్రంగనే ఉండటం గమనార్హం. ఇదే క్రమంలో యువత డ్రగ్స్ బారిన పడకుండా వారి తల్లిదండ్రులు సైతం ఎప్పటికప్పుడు వారిని పర్యవేక్షించి అందుకు అనుగుణంగా వారిని డ్రగ్స్ బారిన పడకుండా జాగరూకత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చెబుతున్నారు.

# వీధి కుక్కల దాడిలో 35 గొర్రెలు మృతి

**చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలి**

**జిఎంపిఎస్ ఆధ్వర్యంలో తిరుమలగిరి ఎమ్మార్వోకి వినతిపత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి

కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వ నష్టపరిహారం ఇవ్వాలని తిరుమలగిరి ఎమ్మార్వో గారికి జిఎంపిఎస్ ఆధ్వర్యంలో మెమోరండం ఇచ్చినాము పూర్తి వివరాల్లోకి వెలితే,వెలిశాల గ్రామంలో ఎల్లంల సమ్మయ్య 35 గొర్రెలను వీధి కుక్కలు రాత్రి కొరికి చంపినాయి ఆ గొర్రెలు చనిపోవడం వల్ల ఎల్లంల సమ్మయ్య కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడింది కుక్కల దాడిలో చనిపోయిన గొర్రెల విలువ సుమారు మూడున్నర లక్షల రూపాయలు ఉంటుంది ప్రభుత్వ ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి సమ్మయ్య కుటుంబానికి న్యాయం చేయవలసిందిగా జిఎంపిఎస్ కొరత ఉంది వెలిశాల గ్రామంలో గతంలో రెండు మూడు సార్లు కుక్కల దాడిలో అనేక గొర్రెలను కొరికేయడం జరిగినది ఆ గ్రామంలో కుక్కలను తక్షణమే నివారించాలని స్థానిక సర్పంచికి ఉన్నత అధికారులకు కూడా తెలియపరచడం జరిగింది ఇప్పటివరకు ఆ గ్రామములో కుక్కలను చంపేయకపోవడం శోచనీయం వీధి కుక్కల వల్ల అనేకమంది కాపర్లు ఇబ్బంది పడతా ఉన్నారు ప్రభుత్వం వారు స్పందించి గొర్రెలకు మేకలకు ఇన్సూరెన్స్ చేయించాలి గొర్రెలకు మేకలకు ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల కుక్కల దాడిలో వర్షాకాలం పిడుగులు పడి యాక్సిడెంట్ ల ద్వారా అనేక గొర్రెలు చనిపోతున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సాయం అందకపోవడం వల్ల గొర్ల



మేకల కాపరులు వీధిన పడే పరిస్థితి ఉన్నది ఈ మధ్యకాలంలో తూర్పు గూడెం గ్రామం తుంగతుర్తి మండలం లో ఒకే రాత్రి 120 గొర్రెలను చంపిన ప్రభుత్వ ఇప్పటివరకు అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయం వీధి కుక్కల వల్ల చనిపోయిన గొర్రెలకు తక్షణమే నష్టపరిహారం అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య కోరారు ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య సమ్మయ్య ఎల్లంల సతీష్ రాములు తదితరులు పాల్గొన్నారు

## ఆర్డీవో రమేష్ రాథోడ్‌ను సత్కరించిన మాజీ సర్పంచ్..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:




బాన్సువాడ గ్రామీణ మండలంలోని కోనాపూర్ గ్రామానికి విచ్చేసిన బాన్సువాడ నూతన ఆర్డీవో రమేష్ రాథోడ్ ను శుక్రవారం మాజీ సర్పంచ్ వెంకట రమణారావు దేశ్ముఖ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ హనుమాన్లు, డాక్టర్ రాములు, బాగయ్య ,అంజా గౌడ్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్లను పరిశీలించిన బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్...



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలంలోని కోనాపూర్ గ్రామంలో పోలింగ్ బూత్లను బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్లలో ఓటర్ల కు కావలసిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారుల కు సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరప్రసాద్ ,ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భరత్, మాజీ సర్పంచ్ వెంకట రమణారావు దేశ్ముఖ, ఎంపిటిసి హనుమాన్లు, అంజా గౌడ్, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ వారోత్సవ వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ సెక్టార్ పరిధిలోని తిర్మాలపూర్ గ్రామం, బాన్సువాడ 3 , అంగన్వాడి కేంద్రంలో పోషన్ భి– పడాయి భి మహోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత , పోషకాహారం ,గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం ,జాగ్రత్తలు , బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు,ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు, ఏడు నెలలు నిండిన వెంటనే అనుబంధ పోషకాహారం మొదలుపెట్టడం మొదలకు అంశములపై అవగాహన కలిగించడం జరిగింది,. అనంతరం గ్రామం లోని తల్లులకు వంటల పోటీలు నిర్వహించడం జరిగింది .గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజ్ సౌభాగ్య,అంగన్వాడీ టీచర్ స్వప్న, సరస్వతి, గ్రామంలోని తల్లులు, పాల్గొనడం జరిగింది.

## కిసాన్ మోర్చా మండల కమిటీ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్



సదాశివనగర్ మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ మండల కిసాన్ మోర్చా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు బొప్పాజివాడి ప్రభాకర్ రావు , ఉపాధ్యాక్షులుగా రామ్ శెట్టి బాస్కర్, వంగి టి రాజు ,ముదుపు పెద్ద బైరవరెడ్డి , ఏనుగు సంజీవరెడ్డి, ప్రదాన కార్యదర్శిగా సామల సంజీవరెడ్డి, కార్యదర్శులుగా బాణావత్ రాజు,సాకలి శంకర్, చిన్న బీర రాజు , జూకంటి కమలకర్ రెడ్డి, సభ్యులు గా తిపిరీ పెట్టి బాల్ చంద్రం , లొంక గోపాల్ రెడ్డి, ప్యారం స్వామి, కుంట రాజులు, ఏనుగు మల్లారెడ్డి ఎన్నుకున్నారు

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ.25 వేలు విరాళం


టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలం ఏడికి గ్రామానికి చెందిన నీరడి సాగర్ బాయి గంగారం దంపతులు నిర్మాణ దశలో ఉన్న అంబేద్కర్ విగ్రహ పనులు పూర్తి చేసేందుకు తమ వంతు సహాయంగా రూ.25 వేలను విరాళంగా గ్రామానికి చెందిన బాబాసాహెబ్ యూత్ సభ్యులకి అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కార్యదర్శి నీరడి గంగాధర్, ప్రతినిధులు ప్రవీణ్, మచ్చుకూరి రాజు, రామకృష్ణ, బాలకృష్ణ, మచ్కూరి వివేక్, సందుల రాజు, తదితరులు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ గా నియామకమైన కాసుల బాలరాజ్ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ పదవి అప్పగించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్, కాంగ్రెస్ నాయకులు బోడ భాస్కర్, కాంగ్రెస్ నాయకులు ,తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ దేవతలకు బోనాలు



టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్

భిక్కనూరు మండలం సిద్ది రామేశ్వర గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు గ్రామదేవతలకు బోనాల పండుగ నిర్వహించారు. ముత్యాలమ్మ , నల్ల పోచమ్మ దేవతలకు భక్తులు మొక్కులు చెల్లించి బోనాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వి డి సి చైర్మన్ బోనాల శ్రీనివాస్, ఎంపీటీసీ మీనా దుర్గా బాబు, మాజీ సర్పంచ్ జనగామ శ్రీనివాస్, బోయిన ప్రసాద్, నర్సింగ్ రావు, భూమలింగం, మాజీ ఉపసర్పంచ్ రాజంపేట లతా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నిర్మించారు.. వదిలేశారు

టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్



బిక్కనూరు మండలం పెద్ద మల్లరెడ్డి గ్రామంలో పెద్ద చెరువు వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము లో భాగంగా వర్టికల్ ఫిల్టర్ కమ్యూనిటీ సొక్ పిట్ నిర్మించారు. లక్షలు వెచ్చించి నిర్మించి వదిలేయడంతో నిరుపయోగంగా ఉండడంతో పెద్ద ఎత్తున విమర్శలు వెలివెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాడుకోలోకి తెవలసిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు కోరుతున్నారుస్త్ర

## నేడు సర్వ సభ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

ఈ నెల 23 (నేడు ) జరిగే మండల సర్వ సభ్య సమావేశం యంపిపి ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే పలు శాఖల సమీక్ష లో మండల స్థాయి అధికారులు ప్రజా ప్రతినిదులు అయ గ్రామాల కార్యదర్శిలు సమయ పాలన పాటించి ఉదయం 10 గంటల కు సర్వ సభ్య సమావేశంలో పాల్గొని మండల అభివృద్ధికి సహకరించాలని యంపిడిఓ హారిసింగ్ కోరారు.

TIMES OF VARTHA (23-03-24)f_times of varha main (13-2).qxd 3/23/2024 6:10 AM Page 6



# ఎన్నికల్లో గెలవాలని బాండ్ పేపర్ అడ్డుపెట్టుకుంటున్నాడు

**పదవి కోసం ప్రజలను మోసం చేస్తున్నాడు**

**ఎంపీ అరవింద్ పై బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి వ్యాఖ్యలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కేవలం ఎన్నికల కోసమే ఎంపీ అరవిందు మరోసారి బాండ్ పేపర్ డ్రామాకు తెర తీశారని, నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని బాండ్ రాసి రైతులను మోసం చేసేందుకు మరో కొత్త నాటకంతో ముందుకు వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, , బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆరోపించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిజామాబాద్ పార్లమెంట్లో ప్రశ్నించే గొంతుక ఎంతైనా అవసరం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ మధ్య ప్రధాన పోటీ అని ఆయన స్పష్టం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని పసుపు బోర్డు పేరుతో ఎంపీ అరవింద్ రైతులను మోసం చేశారని ఆరోపించారు. ప్రధాని మోడీ చేత ప్రకటన చేయించిన ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు ఎక్కడ పెట్టారో చూపెట్టి ప్రజలను ఓట్లు అడగాలని ఆయన డిమాండ్ చేశారు. ఓట్ల కోసమే నిజాం షుగర్ ఫ్యాక్టరీ బాండ్ పేపర్ డ్రామా ఆడుతున్నారన్నారు. ఎన్నికల్లో గెలవకముందు షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని పాదయాత్ర చేశారని, గెలిచిన తర్వాత ఫ్యాక్టరీని ప్రైవేటు భాగస్వామ్యం లో తెరిపిస్తానని ఆనాడే హామీ ఇచ్చి చెరుకు రైతులను మోసం చేసిన చరిత్ర ధర్మపురి అరవింద్ ది అని గుర్తు చేశారు. ఎంపీ అరవింద్ కాలం చెల్లిందని, ఆయన ఓటమి ఖాయం అయిందన్నారు. హామీలు ఇచ్చి మోసం చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎంపీ అరవింద్ ఒకటే అని అన్నారు. బండి సంజయ్ లాంటి వాళ్లు ఓడిపోవాలని ప్రజలు భావిస్తున్నారన్నారు. మార్కెట్లో పసుపు రేటు పెరుగుదలతో బీజేపీ ప్రమేయం ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. అరవింద్ ఎంపీ కాకముందే పసుపు రైతుకు రూ.17వేల ధర లభించిందని గుర్తు చేశారు. తాను నిజామాబాద్ జిల్లాలో సుపరిచితుడు నేనని, తనకు జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో సత్సంబంధాలు ఉన్నాయని, జగిత్యాల జిల్లాలో, కోరుట్ల కు తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. ప్రజలు, కార్యకర్తల మద్దతుతో ఎంపీగా కచ్చితంగా గెలిచి తీరుతానని బాజిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉడికి ఉడకని కూర బువ్వ - నీళ్ల చారుతో భోజనం

- నాణ్యమైన భోజనం పెట్టాలని విద్యార్థుల ఆందోళన
- త్రాగడానికి కలుషితమైన మంచినీరు
- నెలలు గడిచిన కడగని ట్యాంకులు
- పట్టించుకోని హాస్టల్ వార్డెన్

టైమ్స్ ఆఫ్ వార్త - కూల్చారం మెదక్



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలోని బీసీ ప్రత్యేక హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని విద్యార్థులూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉడికి ఉడుకను కూరగాయలతో నీళ్ల చారు తో భోజనం పెడుతున్నారని త్రాగడానికి కూడా పరిశుద్ధమైన వాటర్ లేవని అపరిశుభ్రమైన ట్యాంకులు ఉన్నాయని ట్యాంక్ లోనుండి నీళ్లు ఎన్నిసార్లు చూసిన కలుషితంగా వస్తున్నా యని హాస్టల్ వార్డెన్‌కి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సిబ్బంది మాత్రం మంచి భోజనం ఏర్పాటు చేసుకొని తింటున్నారని తమ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని బాపునగర్ గ్రామశివారులో అక్రమంగా తరలుతున్న ఇసుక ట్రాక్టర్ శుక్రవారం ఎడపల్లి పోలీసులు పట్టుకున్నారు.వివరాలిలా ఉన్నాయి.ఖండ్ గావ్ నుండి బోధన్ మీదుగా ఎడపల్లి మండలంలోని బాపునగర్ వైపు వెళుతున్న ఇసుక ట్రాక్టర్ ను ఎడపల్లి పోలీసులు ఆపి తనిఖీ చేయగా నకిలీ పత్రాలుండడంతో ట్రాక్టర్ ను ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. సదరు ట్రాక్టర్ కు ఖండ్ గావ్ నుండి మినార్ పల్లి ఇసుక తరలించేందుకు బోధన్ తహశీల్దార్ గురువారం నాటికి వే బిల్లులు ఇవ్వగా మినార్ పల్లి వెళ్లాల్సిన ఇసుక ట్రాక్టర్ శుక్రవారం ఎడపల్లి మండలం మీదుగా వెళుతుంటే పోలీసులు పట్టుకొని వేబిల్లులు పరిశీలించారు.వే బిల్లులు గురువారం నాటివి ఉండడంతో ట్రాక్టర్ ను సీజ్ చేశారు. అయితే సదరు ట్రాక్టర్ లు నంబరు ప్లేటు లేకపోవడంతో గమనార్హం.అక్రమ ఇసుక రవాణాను ఉపేక్షించేది లేదని ఎస్సై పేర్కొన్నారు.

## మెదక్ జిల్లా బార్డర్లలో చెక్‌పోస్ట్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - ఘనపూర్ మెదక్



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హవేలీ ఘనపూర్ మండలం పోచమ్మ రాళ్ల వద్ద ఏర్పాటు చేసిన జిల్లా బార్డర్ చెక్ పోస్ట్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆర్డిఓ రమాదేవి కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ స్టాటిక్ సర్వే లైన్స్ బృందాలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు బంగారం నగదు ఇతర కానుకలు పంపిణీ చేసే అవకాశం ఉన్నందున ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసిన తర్వాతనే పంపించాలని అధికారులకు సూచించారు.

## సిఎస్ఐ దేవాలయంలో ఉపవాస ప్రార్థనలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



దూదిగం సీఎస్ఐ దేవాలయంలో ప్రత్యేక ఉపవాస ప్రార్థనలో మెదక్ దయాసిస్ అధ్యక్ష మండల హాస్టల్ బోర్డు కన్వీనర్ రేవా. టి భాస్కర్ క్రైస్తవ భక్తులను ఉద్దేశించి ప్రత్యేక సందేశం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి వ్యక్తికి ప్రార్థన జీవితం అవసరమని ప్రార్థనతో సమస్తమును సాధ్యమని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థన ద్వారా వేడుకున్నప్పుడు మన ఆశలను ఆశయాలను తీరుస్తాడని ప్రార్థన లేని జీవితం వ్యర్థమని దేవుని మనసారా వేడుకున్నప్పుడు ఆశీర్వాదములు పొందగలమని ఈ ఉపవాస దీక్షలో ఉపవాసం అనగా దేవునికి సమీపంగా జీవించడం, శ్రమల కాలంలో మనుషులు చేసిన పాపాల కోసమే సిలువపై మరణించినాడని ఎంత పాపినైన క్షమించే దేవుడు అని బైబిల్ ను ప్రతిరోజు చదవాలని భక్తుల ఉద్దేశించి సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక చర్చి ఫాదర్ మోతే ప్రసాద్, సోంపేట సువర్ణ, కుమారు సురేష్, క్రైస్తవ సంఘ నాయకులు, గ్రామాల యువకులు స్త్రీలు పాల్గొనడం జరిగింది.

## మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తాం

**మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ పార్లమెంట్ పై తప్పకుండా కాంగ్రెస్ జెండా ఎగరవేద్దామని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్, ఎమ్మెల్సీ రగోతం రెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ డిసిసి ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్ తో మైనంపల్లి హనుమంతరావు సమావేశమ య్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా గెలిస్తే తీరుతుందని మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు.



## పుట్టిన పిల్లలకు తల్లిపాలు పట్టించాలి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం**



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి ముర్రుపాలు తాపించడం వల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాజలం అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని తెలిజర్ల అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం తల్లులకు ప్రసవం సమయంలో పాటించాల్సిన పద్ధతుల గురించి అలాగే పుట్టిన పిల్లలకు ముర్రుపాల తాగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కుమారి, రాధా, నర్సమ్మ, తిరుపతమ్మ, అంగన్వాడి ఆయా రాజమ్మ, ఆశా లక్ష్మీ కుమారి, గర్భిణీ స్త్రీలు, తల్లులు, పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మధుమేహ వ్యాధి పరీక్షలు చేయించుకోవాలి

**పిఓఎంసిడి డాక్టర్ మధువరన్**

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



ప్రతి ఒక్కరూ మధుమేహం రక్తపోటు పరీక్షలను చేయించుకోవాలని జిల్లా పిఓఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువరన్ సూచించారు. శుక్రవారం స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పిఓ ఎన్సిడి డాక్టర్ మధువరున్ సందర్శించారు. అనంతరం స్థానిక ఏఎన్ఎం లకు బి పి (రక్తపోటు) బ్లడ్ గ్లూకోస్ (మధుమేహం) పరీక్షలు ఏ విధంగా నిర్వహించాలో ఏఎన్ఎం లకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పిహెచ్ సి పరిధిలో ఉన్న ఎన్ సిడి రికార్డులను టీ హబ్ పనితీరు ఎన్సిడి పోర్టల్ ఫాలో ఆఫ్ స్క్రీనింగ్ మరియు అన్ని ఎన్ సీడీ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదేవిధంగా షుగర్ బీపీ వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి వారికి కావాల్సిన మందులు అందజేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో షుగర్, బీపీకి, చెందిన మందులు అందుబాటులో ఉన్నాయని. ప్రైవేటు ఆసుపత్రుల ఆశ్రయించి డబ్బును వృధా చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ కనకం తనూజా, డాక్టర్ వెంకట ప్రకాష్, డబ్ల్యూహెచ్ఓ శ్రీకాంత్, హెల్త్ సూపర్వైజర్ షేక్ ఇమామ్, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి**

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని సామ్య తండా అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం తల్లులకు ప్రసవం సమయంలో పాటించాల్సిన పద్ధతుల గురించి అలాగే పుట్టిన పిల్లలకు ముర్రుపాల తాగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తల్లులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందు, అంగన్వాడి టీచర్లు సరోజ, జ్యోతి, కుమారి, రమ్య, యశోద, అలాగే గర్భిణీ స్త్రీలు, తల్లులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (23-03-24)f_times of varha main (13-2).qxd 3/23/2024 6:10 AM Page 7



## మడేలేశ్వర శీతల దేవి విగ్రహ ప్రతిష్టాపనకూ ఆహ్వానం

### మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి కి ఆహ్వాన పత్రికా అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట చల్మెడ



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో నూతనంగా నిర్మించిన మడలేశ్వర శీతల దేవి విగ్రహ ప్రతిష్టాపనకు కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని మెదక్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి కి చల్మెడ గ్రామానికి చెందిన నాయకులు శుక్రవారం ఆహ్వాన పత్రికను పద్మాదేవేందర్ రెడ్డి గారికి అందజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రావు, ఎంపీటీసీ బాల్రెడ్డి,ఆకుల మహేందర్, సంఘోళ్ళ శ్రీనివాస్,నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్

మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఎంపిక కోసం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఫామ్ హౌస్‌కు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాప్ రెడ్డి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు.

## కొత్తగా ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



కొత్త ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల ఎమ్మార్వో శివప్రసాద్ కోరారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరోసారి ఓటర్ నమోదు కు అవకాశం కల్పించిందన్నారు. 18 సంవత్సరాల నిండినవారు ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఎంతో గొప్పదని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### తహసిల్దార్ జె.శ్రీనివాసులు, ఎస్సై ఎస్.కె యాకూబ్

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ జె.శ్రీనివాసులు, ఎస్సై ఎస్.కె యాకూబ్ హెచ్చరించారు. శుక్రవారం మండలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని మూసి వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే యజమానిపై కేసు నమోదు చేసి వాహనాలను జప్తు చేస్తామని హెచ్చరించారు.నిర్మాణ అవసరాల నిమిత్తం అనుమతులు తీసుకుని ఇసుకను పొంద వచ్చని సూచించారు.ఇసుక అవసరం ఉన్న వారు ధ్రువ పత్రాన్ని తీసుకుని డీడీ చెల్లించి సంబంధిత తహసీల్దారు నుంచి అనుమతులు పొందాలని చెప్పారు.గుర్తించిన ఇసుక లభ్యత ప్రాంతాల్లో రాత్రి వేళ పోలీసులు గస్తీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ పట్టివేత..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్ ను శుక్రవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంతం బోధన్ మండలం బిక్నెల్లి గ్రామం నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీస్ సిబ్బంది దాడిచేసి పట్టుకున్నట్లు ఎస్సై నాగ్ నాథ్ తెలిపారు. టిప్పర్ నురూరల్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, మొరం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై నాగనాథ్ హెచ్చరించారు.

# నీటి సమస్య లేకుండా చూడండి

- జిల్లా సీఈఓ అప్పారావు
- ఆకస్మికగా సందర్శించిన అధికారి
- శాశ్వత పరిష్కారం చూపాలన్న కాలనీవాసులు

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



**దావుల గోపాల్, గోపాలపురం వాసి**
మిషన్ భగీరథ నీరు రాక పూర్తిగా నీటి సమస్య ఉందని గోపాలపురం వాసి దావుల గోపాల్ అన్నారు. అధికారులు ట్యాంకర్ల ద్వారా కాకుండా శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని అధికారులను కోరారు.

గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు కొంత తగ్గిందని దీనివల్ల ప్రజలు నీటి సమస్యకు గురికాకుండా పైపుల లీకేజీ మోటార్లను బాగు చేసి ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా సీఈవో అప్పారావు అన్నారు. మండలంలోని భాగ్యనగరం, అర్వపల్లి ఆవాస గ్రామమైన గోపాలపురం గ్రామాలను సందర్శించి పరిశీలించారు. అక్కడ గ్రామ ప్రత్యేక అధికారి సందీప్ కుమార్ ద్వారా నీటిని సరఫరాను చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధికారి అక్కడికి చేరుకుని కాలనీ వాసులని మిషన్ భగీరథ నీరు ఎన్ని రోజుల నుండి రావడంలేదని వివరాలను అడిగి తెలుసుకొని నీటి సమస్య పరిష్కరించాలని ప్రత్యేక అధికారికి తెలియజేశారు. మండల వ్యాప్తంగా ప్రజలకు ఏ గ్రామంలో మంచినీటి ఇబ్బంది పడకూడదని అధికారులకు సూచించారు. ప్రజలు ఇబ్బందులకు గురైనట్లయితే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎంపీఓ సందీప్ కుమార్, ఏఈ మహేష్, పం చాయతీ కార్యదర్శి శ్రావణి పంచాయతీ సిబ్బంది యాగా నందం, లింగయ్య తదితరులు ఉన్నారు.

# ఆఫీసర్స్ క్లబ్‌పై టాస్క్‌ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్



బోధన్ పట్టణంలోని ఆఫీసర్స్ క్లబ్ లో శుక్రవారం టాస్క్ ఫోర్సు పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఆఫీసర్స్ క్లబ్‌లో పేకాట ఆడతున్నారన్న సమాచారం అందుకున్న నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులతో దాడి చేసి క్లబ్ లో పేకాట ఆడుతున్న 22 మందిని అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుండి రూ. 24,430 నగదును స్వాధీనం చేసుకొని 22 మందిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దాడి చేసిన వారిలో టాస్క్ ఫోర్సు సీఐ అంజయ్య, బృందం, పట్టణ సీఐ వీరయ్య, సిబ్బంది ఉన్నారు.

# బాధితునికి బాల్యమిత్రుల ఓదార్పు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి కొమురయ్య ఈనెల 12న ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదములో మరణించారు. ఈ సమాచారం అందుకున్న మృతుడు కొమురయ్య కుమారుడు యాకయ్య చిన్ననాటి క్లాస్మేట్స్, బాల్యమిత్రులు బాధిత కుటుంబాన్ని సందర్శించి, మృతుడు కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ పరామర్శలో యాకయ్య బాల్యమిత్రులు నల్లబెల్లి మాజీ సర్పంచ్ ముత్యం సంపత్, సెర్ప్- డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమరయ్య, ఎన్పీడీసీఎల్ డ్రైవర్ అసోసియేషన్ నాయకులు ఆరెల్లి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు గజ్జెల శ్రీనివాస్, అంబాల భాస్కర్, ఆశా వర్కర్లు పూలమ్మ, ప్రేమలతలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో అభ్యర్థుల లావాదేవీలపై నిరంతరం నిఘా పెట్టాలి




## రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

లోక్‌సభ ఎన్నికల్లో డబ్బు ప్రభావానికి అడ్డుకట్ట వేయాలని కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బ్యాంకుల నుంచి రూ.లక్ష దాటిన లావాదేవీలపై నిఘా ఉంచాలని రాష్ట్రాలకు ఇసి లేఖ రాసింది. బ్యాంకు ఖాతాల నుంచి విత్‌డ్రా, డిపాజిట్ల వివరాలపై ఆరా తీయాలని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా లోక్ సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో లేఖ రాశారు. జిల్లా ఎన్నికల అధికారులు అన్ని బ్యాంకుల నుంచి రూ.లక్షకు పైగా లావాదేవీల వివరాలను తీసుకురావాలి. వాటిని విశ్లేషించే బాధ్యత సంబంధిత సిబ్బందికి అప్పగించాలని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ఒకే బ్యాంకు శాఖ నుంచి వివిధ బ్యాంకులకు నగదు బదిలీ అవుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఓటర్లను ప్రభావితం చేసేందుకు వివిధ మార్గాల ద్వారా నగదు లావాదేవీలు చేపట్టే అవకాశం ఉందని, రాజకీయ పార్టీల ఖాతాల నుంచి తీసుకునే లావాదేవీలను పర్యవేక్షించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి బ్యాంకు ఖాతాల నుంచి అతని భార్య, అభ్యర్థిపై ఆధారపడిన వ్యక్తి లక్షకు పైగా లావాదేవీలను అఫిడవిట్‌లో నమోదు చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వెబ్‌సైట్‌లో వివరాలను అందుబాటులో ఉంచాలని, ఎన్నికల షెడ్యూల్ విడుదలకు రెండు నెలల ముందు జరిగిన లావాదేవీలను నిశితంగా పరిశీలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రూ. 10 లక్షల కంటే ఎక్కువ నగదు ఉపసంహరణ, డిపాజిట్‌ను ఖచ్చితంగా పర్యవేక్షించాలి. సంబంధిత వివరాలను ఆదాయపు పన్ను శాఖ నోడల్ అధికారులకు అందజేయాలని రాష్ట్రాలకు రాసిన లేఖలో ఇసి పేర్కొంది.

## మూడంచెలుగా సమన్వయ కమిటీలు

మొదటి పేజీ తరువాయి)..



పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కమిటీలో ఏఐసీసీ పరిశీలకులతో పాటు అక్కడి పార్టీ ముఖ్యులు సభ్యులుగా ఉంటారు. రాష్ట్రంలో ఒక్కో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. నియోజకవర్గ స్థాయి కమిటీలో ఎమ్మెల్యే లేదా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ప్రతి మండలం నుంచి ముఖ్య నేతలుంటారు. బూత్ స్థాయి కమిటీల్లో ఆ పరిధిలోని చురుకైన పార్టీ సభ్యులు ఐదుగురికి అవకాశం కల్పిస్తారు. బూత్ కమిటీలో ఉండే ఐదుగురే ఈ సారి ఎన్నికల్లో అత్యంత కీలక పాత్ర పోషించనున్నారు. ఈ ఎన్నికలకు వీరే సైనికులుగా నిలబడతారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థికి ఆ బూత్‌లో వచ్చిన ఓట్ల సంఖ్య బూత్ కమిటీ సభ్యుల పని తీరుకు ప్రాతిపదికగా ఉంటుందన్నారు. బూత్ కమిటీల్లో ఉన్న సభ్యులకు భవిష్యత్తులో తగిన గుర్తింపునిస్తామని సీఎంముఖ్య నేతలతో ఈ సందర్భంగా చెప్పారు. పనితీరును బట్టి త్వరలో నియమించే ఇందిరమ్మ కమిటీల్లో వారికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, అర్హులైన లబ్ధిదారుల ఎంపికను పర్యవేక్షించే బాధ్యతలను నిర్వహించేందుకు ఆయా కమిటీలను ఏర్పాటు చేస్తామంటూ సీఎం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఆరు రోజుల ఈడీ కస్టడీకి కేజ్రీవాల్

మొదటి పేజీ తరువాయి)..



పది రోజులు కస్టడీకి కోరింది.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంటల్లోపు ఆయనను కోర్టు ముందు హాజరుపరిచినట్లు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలను పాటించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారుఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తులకు మేలు చేసేందుకు డబ్బులు (లంచం) అడిగారని పేర్కొంది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియాకు బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ తీసుకెళ్లింది. ఈ కేసులో సహ నిందితురాలుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కె.కవిత వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నామని ప్రస్తావించింది. రెండు పర్యాయాలు నగదు బదిలీ జరిగిందని వివరించింది. సౌత్ గ్రూప్‌నకు లిక్కర్ పాలసీలో లబ్ది చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని తెలిపింది. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజ్రీవాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజ్రీవాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని కోర్టుకు ఈడీ తెలిపింది.

### తన జీవితం దేశానికే అంకితం: కేజ్రీవాల్

తన జీవితం దేశానికే అంకితమని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో ఈడీ అరెస్ట్ తర్వాత ఆయన తొలిసారి మీడియాతో మాట్లాడారు. ఎక్కడ ఉన్నా దేశం కోసం పనిచేస్తుంటానని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం ఆయనను ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ ఎవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఆ సమయంలో కేజ్రీవాల్ కోర్టు లోపలికి వెళ్తూ.. 'నా జీవితం దేశానికి అంకితం. లోపల ఉన్నా బయట ఉన్నా దేశం కోసం పనిచేస్తుంటా' అని పేర్కొన్నారు.

## భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎంపికలో తెరపైకి బీసీ కార్డు

మొదటి పేజీ తరువాయి)..



వ్యూహరచన చేస్తున్న తరుణాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అనుయాయుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేయించి కోమటిరెడ్డి బ్రదర్స్ ఆధిపత్యానికి తెరదింపాలని చేస్తున్న ప్రయత్నాలను ఎప్పటికప్పుడు చెక్ పెట్టుతు ముందుకు సాగిపోతున్నారు. రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీస్తుందని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా తన కూతురును దించాలని గతంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రయత్నాలు జరిపారన్న విషయం వెలుగు చూసింది.. అంతేగాక కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన అన్న కుమారుడిని కూడా బరిలో దింపాలని ప్రయత్నాలు జరిపారు. అంతేగాక తెలంగాణ ట్రబుల్ షూటర్, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ద్వారా కొందరు ప్రయత్నాలు జరిపారు. సీటు ఖాయమని ప్రకటిస్తే పార్టీ మారుతానన్న నాయకుల పేర్లు కూడా వెలుగు చూశాయి. ఈ తరుణంలో గత నెల రోజుల క్రితం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి అధిష్టానం బీసీ అభ్యర్థికి సూచిస్తే తాను గెలిపించుకుంటానని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో తాను తెలంగాణ మంత్రివర్గంలో మంత్రిని అయితే బాగుంటుందని భావించిన రాజగోపాల్ రెడ్డి సమయం కోసం వ్యూహాలు పన్నుతు సమయం కోసం వేచి చూడడం ప్రారంభించారు. ఎన్నికల్లో తన భార్యను భువనగిరి నుండి పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం ముందు ప్రతిపాదనలను అధిష్టానం ముందు ఉంచిన విషయం తెలిసిందే. ఈ హటాత్తు పరిణామంతో కొందరు నాయకులు కంగు తిన్నారు. జరగబోవు మంత్రివర్గ విస్తరణలో తనకు మంత్రి పదవి ఖాయం చేసుకునేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి తో పలుమార్లు కలిసి తన అభిప్రాయం ముఖ్యమంత్రితో వెల్లడించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో తన భార్యను భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి టికెట్ ఇవ్వాలని కోరినప్పటికీ, వ్యూహాత్మకంగా భువనిగిరి సీటు బీసీ కి ఇవ్వాలని శుక్రవారం నిర్వహించిన విలేకరు సమావేశంలో ప్రకటించి ప్రకటన రాజకీయమని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేగాక తన భార్య లక్ష్మిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే బరిలో దింపుతానని ప్రకటించిన మెలికను కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. నిజంగానే రాజగోపాల్ రెడ్డికి బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటానన్న పట్టణంలో వాస్తవం ఉంటే తనకు నచ్చిన బీసీ అభ్యర్థికి టికెట్ ఇప్పించి గెలిపించుకుంటే రాజగోపాల్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతారని ప్రజలు భావిస్తున్నారు. అంతేగాక జరగబోవు మంత్రివర్గ విస్తరణలో తనమంత్రిబేర్త్‌ను ఖాయం చేసుకునేందుకే రాజగోపాల్ రెడ్డి రాజకీయ వ్యూహాత్మక ఎత్తుగడ అని నెటిజన్‌లో అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా రాజగోపాల్ రెడ్డి పలు మార్లు మీడియా ముఖంగా ప్రకటించిన విధంగా భువనగిరి ఎంపీ సీటును రాజగోపాల్ రెడ్డికి నచ్చిన, కోరుకున్న బీసీ అభ్యర్థికి టికెట్ ఇప్పించి గెలిపించుకుంటారా లేదా అన్న విషయం భవిష్యత్తు నిర్ణయిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సన్‌రైజర్స్‌కు తొలి సవాల్



**కోల్‌కత :** 2023 డిసెంబర్, ఐపీఎల్ ఆటగాళ్ల వేలం. ఆసీస్ స్పీడ్‌స్టర్ పాట్ కమిన్స్ రికార్డు స్థాయిలో రూ.20.5 కోట్ల ధరకు సన్‌రైజర్స్ గూటికి చేరాడు. ఆ రికార్డు ఎంతోసేపు నిలువలేదు. రెండు గంటల్లోనే ఆసీస్‌కే చెందిన మరో పేసర్ మిచెల్ స్టార్క్ బద్దలు కొట్టాడు. రూ.24.75 రికార్డు ధరతో స్టార్క్‌ను నైట్‌రైడర్స్ దక్కించుకుంది. ఇప్పుడు ఐపీఎల్ 17 సీజన్ తమ తొలి మ్యాచ్‌లోనే మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్ ముఖాముఖి ఫైట్‌కు సిద్ధమయ్యారు. ఐపీఎల్ వేలంలో రికార్డు ధర సొంతం చేసుకున్న ఈ ఆటగాళ్ల తొలి మ్యాచ్‌లో జట్టుకు ఏ విధంగా విజయాన్ని అందిస్తారో చూడాలి. కోల్‌కత నైట్‌రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ గత సీజన్‌లో ఆశించిన ఫలితాలు సాధించలేదు. ప్రధానంగా ఇరు జట్లకు ఓ బలమైన నాయకత్వం కొరవడింది. పాట్ కమిన్స్ సారథ్యంలో సన్‌రైజర్స్ విజయంతో వేట మొదలెట్టేందుకు చూస్తుండగా.. గౌతం గంభీర్ శిక్షణ సారథ్యంలో నైట్‌రైడర్స్ సైతం సానుకూల ఆరంభంపై కన్నేసింది. హైదరాబాద్, కోల్‌కత మ్యాచ్ నేడు రాత్రి 7.30 గంటలకు ఆరంభం కానుంది. ఆ నలుగురు ఎవరు? : సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు విదేశీ ఆటగాళ్ల ఎంపిక కత్తిమీద సాము కానుంది. గత సీజన్ కెప్టెన్, ఎస్ఏ20లో సన్‌రైజర్స్ విజయసారథి ఎడెన్ మార్క్‌రామ్ ఈ సీజన్‌లో తుది జట్టులో నిలిచేది అనుమానంగా మారింది. పాట్ కమిన్స్, డ్యాషింగ్ ఓపెనర్ ట్రావిశ్ హెడ్ ఇద్దరు ఖాయం. హెన్రిచ్ క్లాసెన్, గ్లెన్ ఫిలిప్స్, ఎడెన్ మార్క్‌రామ్, మార్కో జాన్సెన్, వానిందు హసరంగ మిగతా రెండు స్థానాలకు పోటీపడుతున్నారు. స్వదేశీ ఆటగాళ్లలో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో మెరుగైన ప్రదర్శన ఎవరు చేస్తున్నారనే అంశంలో నాయకత్వం ఓ అంచనాకు వస్తే.. అప్పుడు విదేశీ బ్యాటర్లు, బౌలర్లలో ఎవరిని ఎంచుకోవాలనే సందిగ్ధతకు తెరపడే అవకాశం ఉంది. సహజంగానే స్పిన్‌కు అనుకూలించే ఐపీఎల్ పిచ్‌లపై వానిందు హసరంగను వదిలేసి సన్‌రైజర్స్ బరిలోకి దిగుతుందా అనేది ఆసక్తికరంగా మారింది.

## కవితకు చుక్కెదురు..

మొదటి పేజీ తరువాయి)..



ఉన్న విధానాలను బట్టి వ్యాపారం చేసేందుకు ఎవరైనా వస్తారని బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వర్ రావు అన్నారు. అలాంటి ఆకర్షణ రీతిలో ఉన్న లిక్కర్ పాలసీపై ఈడీ వ్యవహరిస్తోన్న తీరు సరికాదన్నారు. లిక్కర్ స్కాంలో కవిత, కేజ్రీవాల్ అరెస్ట్‌లను ఖండిస్తూ శుక్రవారం నాడిక్కడ బీఆర్ఎస్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, కేఆర్ సురేశ్ రెడ్డి, వద్ది రాజు రవిచంద్ర, మన్నె శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన తరువాత పాలసీలు మార్చుక ంటాయని, కొత్త చట్టాలు తెస్తాయని అన్నారు. లిక్కర్ విధానం అనేది ఢిల్లీ సర్కార్ తెచ్చిన గవర్నమెంట్ పాలసీ అని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ కూడా గత పదేండ్లలో బొగ్గు గనులు, ఎయిర్ పోర్ట్‌లు, రోడ్లను ప్రయివేటీకరించిందని చెప్పారు. అయితే దేశ చరిత్రలో తొలిసారి కేంద్రంలోని అధికార పార్టీ పెద్ద ఎత్తున రాజకీయ కక్ష సాధింపునకు పూనుకుందని విమర్శించారు. అందులో భాగంగానే కవిత, కేజ్రీవాల్ అరెస్ట్ జరిగిందన్నారు. దేశంలోని ప్రాంతీయ పార్టీలను బలహీనం చేసి, లొంగదీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎన్డీఏలో మొదటి నుంచి మిత్ర పక్షంగా ఉన్న శివసేన, అకాలీదల్‌ను కూడా బీజేపీ ఇబ్బందిపెట్టిందని గుర్తు చేశారు.

## సూపర్‌కింగ్స్ బోణీ

### తొలి మ్యాచ్‌లో బెంగళూర్‌పై గెలుపు

### ముస్తాఫిజుర్ 4 వికెట్ల జోరు

### రాణించిన రచిన్, జడేజా, దూబె



**హైదరాబాద్ :**

చెన్నై సూపర్‌కింగ్స్ బోణీ కొట్టింది. ఐపీఎల్ 17 సీజన్ ఆరంభ మ్యాచ్‌లో అదిరే విజయం సాధించింది. రాయల్ చాలెంజర్స్ బెంగళూర్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపొందిన డిఫెండింగ్ చాంపియన్ చెపాక్‌లో సూపర్ షో చేసింది. 174 పరుగుల ఛేదనలో సూపర్‌కింగ్స్ బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. అరంగేట్ర బ్యాటర్ రచిన్ రవీంద్ర (37, 15 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) ధనాధన్ ఆరంభం అందించాడు. అజింక్య రహానె (27, 19 బంతుల్లో 2 సిక్స్‌లు), కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (15, 15 బంతుల్లో 3 ఫోర్లు), డార్లీ మిచెల్ (22, 18 బంతుల్లో 2 సిక్స్‌లు) సమయోచిత ఇన్నింగ్స్‌లతో మెరిశారు. ఇంపాక్ట్ ఆటగాడు శివం దూబె (34 నాటౌట్, 28 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్)) ఆరంభంలో నెమ్మదిగా ఆడినా ఆఖర్లో జోరందుకున్నాడు. రవీంద్ర జడేజా (25 నాటౌట్, 17 బంతుల్లో 1 సిక్స్) తోడుగా ఛేదనను అలవోకగా ముగించాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 173 పరుగులు చేసింది. యువ బ్యాటర్ అనుజ్ రావత్ (48, 25 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), దినేశ్ కార్తీక్ (38 నాటౌట్, 26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) సూపర్ భాగస్వామ్యంతో బెంగళూర్‌కు మంచి స్కోరు అందించారు. ముస్తాఫిజుర్ రెహమాన్ (4/29) దెబ్బకు 78/5తో కష్టాల్లో కూరుకున్న ఆర్సీబీని రావత్, కార్తీక్ జోడీ 50 బంతుల్లో 95 పరుగుల భాగస్వామ్యంతో నిలబెట్టింది.

### ఆదుకున్న రావత్ :

టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న బెంగళూర్‌కు ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ డుప్లెసిస్ (35, 23 బంతుల్లో 8 ఫోర్లు), విరాట్ కోహ్లి (21) తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. కానీ ముస్తాఫిజుర్ వరుస వికెట్లతో బెంగళూర్‌ను వణికించాడు. ఇన్నింగ్స్ ఐదో ఓవర్లో డుప్లెసిస్, రజత్ పాటిదార్ (0)ను అవుట్ చేసి గట్టి దెబ్బ కొట్టాడు. గ్లెన్ మాక్స్‌వెల్ (0) డకౌట్‌తో ఆర్సీబీ శిబిరం ఢలా్ పడింది. ఈ దశలో కోహ్లి, కామెరూన్ గ్రీన్ (18, 22 బంతుల్లో 1 ఫోర్) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఇన్నింగ్స్ 12వ ఓవర్లో ముస్తాఫిజుర్ మళ్లీ పంజా విసిరాడు. కోహ్లి, గ్రీన్‌లను డగౌట్‌కు చేర్చాడు. 78/5తో కష్టాల్లో కూరుకున్న బెంగళూర్ 100 పరుగులు చేయటం కష్టమే అనిపించింది. ఈ దశలో అనుజ్ రావత్ (48), దినేశ్ కార్తీక్ (38 నాటౌట్) బెంగళూర్‌ను ఆదుకున్నారు. ఈ జోడీ 50 బంతుల్లోనే 95 పరుగులు జోడించారు. చివరి ఐదు ఓవర్లలో ఏకంగా 71 పరుగులు పిండుకున్నారు. తుషార్ దేశ్‌పాండే వేసిన ఇన్నింగ్స్ 18వ ఓవర్లో అనుజ్ రావత్ విశ్వరూపం చూపించాడు. మూడు సిక్సర్లు, ఓ ఫోర్ సహా ఆ ఓవర్లో 25 పరుగులు పిండుకున్నాడు. దీంతో ఆర్సీబీ 173 పరుగులు చేసింది.

సంక్షిప్త స్కోరు వివరాలు :

**రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ :** 173/6 (రావత్ 48, కార్తీక్ 38, ముస్తాఫిజుర్ 4/29, చాహర్ 1/37)

**చెన్నై సూపర్ కింగ్స్ :** 176/4 (రచిన్ రవీంద్ర 38, శివం దూబె 34, రహానె 27, కామెరూన్ గ్రీన్ 2/27)

## బీఆర్ఎస్ గ్రీన్‌సిగ్నల్

మొదటి పేజీ తరువాయి)..



చేయాల్సి ఉంది. సికింద్రాబాద్ నుంచి ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ పేరు ఖరారైనట్టు ప్రచారం జరుగుతోంది. మిగతా స్థానాలకు కసరత్తు కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. పెండింగ్ సీట్లకు రెండు మూడు రోజుల్లో అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉందని తెలిపాయి. 30వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయి సమావేశాలు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుక్రవారం మెదక్ లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులతో ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో భేటీ అయ్యారు. పార్టీ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, ముఖ్య నేతలు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, భూంరెడ్డి, వేలేటి రాధకృష్ణశర్మ తదితరులు దీనికి హాజరయ్యారు. సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తిరుమలకు వెళ్లడంతో భేటీకి రాలేదు. ఈ సందర్భంగా ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు మెదక్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని నేతలను కేసీఆర్ ఆదేశించారు. ఆలోగా అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని మండలాల వారీగా కార్యకర్తల సమావేశాలను పూర్తి చేయాలని పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులకు సూచించారు. మెదక్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో రెండు లేదా మూడు ఎన్నికల ప్రచార సభలు నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావుకు సూచించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066